



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 1, పేజీలు - 08

శుక్రవారం, మే 30, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





# కారులో కంగారు

## - కేటీఆర్ టార్గెట్‌గా కవిత సంచలన వ్యాఖ్యలు.?

- పార్టీని నడిపే సత్తా లేనివారు తనకు నీతులు చెబుతున్నారని ఘాటు వ్యాఖ్యలు
- తాను అడ్డుగా ఉన్నాననే కొందరు తనను దూరం పెట్టాలని చూస్తున్నారని ఆరోపణ
- కాంగ్రెస్ పార్టీతో 2013 తర్వాత తాను మాట్లాడలేదని కవిత స్పష్టీకరణ
- తాను కూడా కేసీఆర్ లాగే మొండిదాన్నని, ఎవరికీ భయపడనని వ్యాఖ్య
- వర్కింగ్ ప్రెసిడెంట్ కేవలం ట్వీట్లకే పరిమితమైతే ఎలాగని ప్రశ్న



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మీడియాతో చిట్‌చాట్‌లో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణవ్యాప్తంగా సంచలం సృష్టిస్తున్నాయి. పార్టీలోని అంతర్గత సమస్యలను మీడియాతో పంచుకోవడంతో, ఆ పార్టీలో అంతర్గత సంక్షోభం నెలకొన్నట్లు అర్థం అవుతోంది. తనపై కుట్రలు జరుగుతున్నాయని చెప్పడం ఆ గులాబీ పార్టీలో పాతుకుపోయిన విభేదాలు, నాయకత్వ సంక్షోభాన్ని చూపించేలా ఉన్నాయి.

### కమలంలో, గులాబీని కలపేసే కుట్ర

తనపై కుట్రలు జరుగుతున్నాయంటూ మాట్లాడిన కవిత పార్టీపై జరుగుతున్న మరో కుట్రను బహిర్గతం చేశారు. బీఆర్ఎస్ ని బీజేపీలో కలిపేందుకు కొందరు పార్టీ అగ్రనేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కుట్ర తాను జైలుకు వెళ్లినప్పటి నుంచి మొదలైందని వివరించారు. జైలుకు వెళ్లేటప్పుడు పార్టీకి రాజీనామా చేస్తానని చెప్పినా తన మాట వినలేదని వాపోయారు. అయితే ఇక రానున్న రోజుల్లో పార్టీ మనుగడ కష్టం అన్న రీతిలో ఆమె చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు గులాబీ పార్టీ కార్యకర్తలు, నేతలను షాక్‌కు గురి చేస్తున్నాయి. అంతే కాకుండా తాను ఈ కుట్రలకు అడ్డుపడుతున్నందుకే తనను బయటకు పంపే కుట్రలు చేస్తున్నారన్నట్లుగా కవిత వ్యాఖ్యలు ఉన్నాయి.

### లీకులతో కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తారా?

కేసీఆర్‌కు తాను రాసిన లేఖను ఎవరు బయటపెట్టారో వెలికి తీయమంటే తనపై దుష్ప్రచారానికి దిగారని ఆగ్రం వ్యక్తం చేశారు కవిత. లీకు వీరులు పట్టుకోమంటే, గ్రీకు వీరులు తనపై దండెత్తుతున్నారని ఎద్దేవా చేశారు. కవిత చేసిన ఈ వ్యాఖ్యలు నాయకత్వ స్థానంలో ఉన్న కొందరు నేతలు తనను పార్టీలో బలిపశువును చేసేందుకు కుట్రలు చేస్తున్నారన్న చర్చకు దారి తీస్తోంది. తాను కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వచ్చిన తప్పుడు వార్తలను ఎందుకు పార్టీ ఖండించడం లేదని ప్రశ్నించారు. ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు తనను పార్టీలో ఒంటరి చేస్తున్నారన్న భావన వ్యక్తం చేసేలా ఉంది.

2లో..

# పీఓకేపై కేంద్ర ప్రభుత్వం సంచలనం

## - భారత్‌లో ఓ భాగమని తేల్చి చెప్పిన రాజ్ నాథ్ సింగ్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాదుల దాడి అనంతరం భారత్‌- పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణం కొనసాగుతోంది. పాకిస్తాన్ భూభాగంపై నుంచి చొరబాట్లు సైతం చోటు చేసుకుంటోండటంతో భారత ఆర్మీ అప్రమత్తంగా ఉంటోంది. రెప్ప వాల్చకుండా పహారా కాస్తోంది. ఈ పరిణామాల మధ్య రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మరో సంచలన ప్రకటన చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ పై కేంద్ర ప్రభుత్వ ఉద్దేశం ఏమిటో స్పష్టం చేశారు. పీఓకేలో నివసించే మెజారిటీ ప్రజలు భారత్ వైపు చూస్తోన్నారని, సత్సంబంధాలను కోరుకుంటోన్నారని అన్నారు.

2లో..

# రక్షణ కొనుగోళ్ల జాప్యంపై ఎయిర్ చీఫ్ మార్షల్ తీవ్ర ఆందోళన

## - సంతకాలు తప్ప ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కావడం లేదన్న అమర్ ప్రీత్ సింగ్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రక్షణ రంగంలో కీలకమైన సేకరణ ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కాకపోవడంపై భారత వైమానిక దళ ప్రధానాధికారి, ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్వదేశీ

2లో..

# ట్రంప్ కు భయపడి యుద్ధం ఆపారు

## - మోదీ కాలం చెల్లిన రూపాయన్న సీఎం రేవంత్

- ట్రంప్ బెదిరింపులకు మోదీ తలొగ్గారన్న రేవంత్ రెడ్డి
- పాక్‌తో యుద్ధం మధ్యలోనే ఎందుకు ఆపారంటూ నిలదీత
- ఇందిరమ్మ ధైర్యం మోదీలో లేదని విమర్శలు
- దేశ ఆత్మగౌరవాన్ని ట్రంప్ కాళ్ల దగ్గర పెట్టాంటూ ఆగ్రహం

2లో..



# తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక నియామకాలు

## - కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి అధికారిక ప్రకటన



2లో..

# ధైర్యముంటే రేపే ఎన్నికలు నిర్వహించండి

## - ప్రధాని మోదీకి సవాల్ విసిరిన మమతా



2లో..

# వైనాట్లు,గొడ్డలి పోట్లు మన రాజకీయం కాదు

## - కలిసి కట్టుగా ఉంటే వైసీపీ అడ్రెస్ ఉండదు

- కడపలో ముగిసిన టీడీపీ మహానాడు
- ముగింపు సభలో చంద్రబాబు ప్రసంగం
- ఆర్థిక ఉగ్రవాదులపై 'ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్' కు పిలుపు
- కడప మహానాడు వేదికగా గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు
- రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పునరుద్ఘాటన
- టీడీపీ కార్యకర్తల త్యాగాలతోనే ప్రజాపాలన సాధ్యమైందని వ్యాఖ్య



**కడప (ప్రశ్న న్యూస్)** పాక్ ఉగ్రవాదులను ఏరిపారేసిన ఆపరేషన్ సింధూర్ స్ఫూర్తితో ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్, పాజిటివ్ పాలిటిక్స్, ప్రోగ్రెసివ్ పాలిటిక్స్‌కు నాంది పలుకుదామని టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. కడపలో టీడీపీ మహానాడు ముగింపురోజు ఆయన కీలక ఉపన్యాసం చేశారు. టెర్రరిస్టులు దేశానికి ఎంత ప్రమాదమో రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక ఉగ్రవాదులు సమాజానికి అంతకంటే ప్రమాదకరమని, వారిని రాష్ట్రం నుంచి

2లో..

# ఉమ్మడి వరంగల్ కలెక్టర్ల పనితీరుపై అసంతృప్తి

## - ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ అనుమతుల్లో నిర్లక్ష్యం తగదన్న మంత్రి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్ల పనితీరుపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రజలకు అత్యంత కీలకమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన అనుమతుల మంజూరు ప్రక్రియలో నిర్లక్ష్యం తగదని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని,

2లో..

# మన జెండా పీకేస్తాం అన్నోళ్లు అడ్రస్ లేకుండా పోయారు

## - మహానాడు చివరి రోజు నారా లోకేశ్ ప్రసంగం



**కడప (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ జెండా పీకేస్తామని, పార్టీని లేకుండా చేస్తామని అన్నవారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కడపలో జరిగిన మహానాడు వేదికగా ఆయన మాట్లాడుతూ, వై నాట్ 175 అన్నవారికి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎదుర్కొన్న సవాళ్లను, కార్యకర్తల త్యాగాలను స్మరించుకుంటూ, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రగతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

### - మాస్ జాతర అదిరిపోయింది

తిరుమల తొలిగడప దేవుని కడప, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం,

2లో..

# ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

## - 3 రోజుల్లో ప్రభాకర్ రావు రాక



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపులు చోటు చేసుకుంటున్నాయి. ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరో చీఫ్ ప్రభాకర్ రావు ఇండియాకు రానున్నారు. ఆయన దాఖలు చేసుకున్న పిటిషన్‌ను జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మల బెంచ్ ఈ కేసును విచారించింది. ప్రభాకర్ రావు పాస్‌పోర్టు, గతంలో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈ పాస్ పోర్టును తిరిగి అతనికి అందజేయాలని కోర్టు ఆదేశించింది. పాస్‌పోర్టు అందిన మూడు రోజుల్లో ప్రభాకర్ రావు భారత్‌కు తిరిగి రావాలని కోర్టు ఆదేశించింది. అతను దర్యాప్తు అధికారి ముందు హాజరు కావాలని, దర్యాప్తుకు పూర్తిగా సహకరించాలని సూచించింది. అదే సమయంలో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ప్రభాకర్ రావును అరెస్టు చేయవద్దని సుప్రీంకోర్టు తెలంగాణ పోలీసులకు ఆదేశించింది. దీంతో తాత్కాలికంగా అరెస్టు నుంచి తప్పించుకోవచ్చు. పాస్‌పోర్టు అందిన మూడు రోజుల్లో భారత్‌కు తిరిగి వస్తానని ప్రభాకర్ రావు కోర్టుకు అఫిడవిట్ రూపంలో రాతపూర్వక హామీ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు 5కు వాయిదా వేసింది. సీనియర్ పోలీస్ ఆఫీసర్ అయిన ప్రభాకర్ రావు, గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు, హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్‌లను గా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 2024 మార్చిలో పంజాగుట్ట పోలీసులు ఈ కేసును నమోదు చేసిన తర్వాత, ప్రభాకర్ రావు అమెరికాకు వెళ్లిపోయారు. ఏడాదిన్నరగా అమెరికాలో ఉంటున్నారు.

2లో..

# మా వాళ్లు బీఆర్ఎస్‌తో కుమ్మక్కయ్యారు

## - కవిత చెప్పింది నిజమే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చుట్టూ అలుముకున్న పరిణామాలు, ఆమె చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన సంచలన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఆఫ్ ద రికార్డులో కవిత మాట్లాడిన

2లో..

# 'గద్దర్ ఫిల్మ్ అవార్డుల'ను ప్రకటించిన ప్రభుత్వం

## - ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించనున్న 'గద్దర్ ఫిల్మ్ అవార్డుల'ను జ్యూరీ ఛైర్‌పర్సన్, ప్రముఖ నటి జయసుధ ప్రకటించారు. గురువారం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో కలిసి ఆమె మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. సుమారు 14 సంవత్సరాల విరామం అనంతరం

3లో..

# రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

## - కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్న మంత్రి నాదెండ్ల



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని తిరిగి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని, రేషన్ డీలర్లు ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టి, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు.

3లో..

# కారులో కంగారు

సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేస్తున్నారన్న కవిత తన జోలికి వస్తే సహించనని హెచ్చరికలు చేశారు. ఈ మాటలు టీం కేటీఆర్ పేరుతో సోషల్ మీడియాలో చేస్తోన్న ప్రచారంపైనే అన్నది మాత్రం స్పష్టంగా అర్థం అవుతోంది.

**- కేసీఆర్ నాయకత్వం తప్ప మరెవరని అంగీకరించేది లేదు**

పార్టీలో అందరూ సమానమే అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా కవిత బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని స్పష్టంగా మీడియా ముందు చెప్పినట్లు అర్థం చేసుకోవచ్చు. పార్టీలో నెంబర్ వన్ కేసీఆర్, నెంబర్ టూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అయితే తాను కేసీఆర్ నాయకత్వం తప్ప వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకత్వాన్ని అంగీకరించేది లేదన్న సంకేతాలు ఈ వ్యాఖ్యల ద్వారా పార్టీ అధినేతకు పంపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎందుకంటే పార్టీ అధ్యక్షుడైన కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కేటీఆర్‌కు కట్టబెట్టారు. అయితే తాజాగా కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీలో నెంబర్ టూగా ఉంటున్న కేటీఆర్‌ను ఉద్దేశించినవే అన్న చర్చ విస్తృతంగా సాగుతోంది. ఇది ఓ రకంగా కేసీఆర్ నిర్ణయాన్ని తప్పుబట్టినట్లేనన్న వ్యాఖ్యలు వినపడుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే పార్టీలో కేటీఆర్ స్థానాన్ని, ఆయన నాయకత్వాన్ని అంగీకరించేది లేదన్న స్పష్టతను కల్వకుంట్ల కవిత ఈ మీడియా చిట్ చాట్ ద్వారా ఇచ్చినట్లైంది.

**- కేసీఆర్‌ను నడిపే కోటరీపైన నిప్పులు**

కేసీఆర్‌ను తామే నడిపిస్తున్నామని చెప్పుకునే వారిని కవిత వదిలిపెట్టలేదు. కేసీఆర్‌కు నోటీసులు వస్తే సైలంట్‌గా ఉన్న గులాబీ నేతలు, మరో నేతకు అంటూ కేటీఆర్ ప్రస్తావన తెచ్చారు. కేటీఆర్‌కు ఈడీ నోటీసులు ఇస్తే మాత్రం ఎందుకు హంగామా ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యల ద్వారా కేసీఆర్‌ను మించిపోయినట్లు సదరు నేతల ప్రవర్తన ఉందని చెబుతూనే ఈ విషయంలో కేసీఆర్ మౌనాన్ని కూడా ప్రశ్నించినట్లు ఈ వ్యాఖ్యలు ఉన్నాయి. కోవర్టులు ఉన్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఉదాహరిస్తూ ఆ కోవర్టులను ఎందుకు పార్టీ పక్కకు పెట్టడం లేదని కౌంటర్ క్వశ్చన్ వేశారు. ఈ వ్యాఖ్యలు పార్టీలో మరింత సంచలనంగా మారాయి. కేసీఆర్ తాను సైలంట్‌గా ఉండిపోయి, కవిత విమర్శిస్తున్న నేతల చేతుల్లో పార్టీ మొత్తాన్ని పెట్టారా అన్న చర్చ గులాబీ పార్టీలో సాగుతోంది.

**- కేసీఆర్‌తో దూరం పెంచుతున్నారు**

"కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ" అని కవిత వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం నాకు లేదు" అని ఆమె తేల్చిచెప్పారు. తనపై, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. "నన్ను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసు" అని అన్నారు. ఈ వ్యాఖ్యలు, తనపై జరుగుతున్న కుట్ర పార్టీలోని అత్యంత సన్నిహితుల లేదా ఇంట్లోని వారితోనే మొదలైనట్లు ఆమె మాటల ద్వారా స్పష్టం అవుతోంది. ఆమె కుటుంబ సభ్యులే తన రాజకీయ భవిష్యత్తుకు అడ్డుపడుతున్నారనే అభిప్రాయం ఆమె మాటల్లో కనిపిస్తోంది. కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా ఆమె ఆరోపించడం గమనార్హం. ఇది కుటుంబంలోనే తనకు వ్యతిరేకంగా చక్రం తిప్పినట్లు ఆమె భావిస్తున్నారని తెలియజేస్తుంది. పార్టీలో తన స్థాయి, ప్రాధాన్యత తగ్గించడానికి అంతర్గతంగానే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె పరోక్షంగా ఆక్షేపించారు.

**- బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం తెలంగాణ జాగృతి అవుతుందా?**

బీఆర్ఎస్ పార్టీ చేయాల్సిన పనులు తాను తెలంగాణ జాగృతి తరపున చేస్తున్నానని కవిత మరో సంచలన వ్యాఖ్యలు చేశారు. "జాగృతి పని చేస్తోంది, బీఆర్ఎస్ ఏం చేయడం లేదు" అని మీడియాతో ఆమె చేసిన వ్యాఖ్యలు చాలా కీలకమైనవిగా చెప్పాలి. పార్టీ తన బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైందని, ఆ లోటును జాగృతి భర్తీ చేస్తోందని ఆమె చెప్పకనే చెబుతున్నారు. ఇది బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా తెలంగాణ జాగృతిని నిలబెట్టాలనే కవిత ఆలోచనను స్పష్టం చేస్తోందా అన్న ప్రశ్నను సర్వత్రా రేకెత్తిస్తోంది. ఇదే కాకుండా పార్టీలో తన ప్రాధాన్యతను పెంచుకోవడమే కాకుండా, ఒక వేళ తనను పక్కన పెడితే తనకు ప్రత్యామ్నాయ వేదిక ఉందని చెప్పే ప్రయత్నంగా కూడా అర్థం చేసుకోవచ్చు. మరో కోణంలో చూస్తే పార్టీలో తాను చేయాల్సిన పనులు చేయనీనందుకే , జాగృతి ద్వారా పని చేస్తున్నానని చెబుతోందా అన్న ప్రశ్నలు తలెత్తేలా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయి.అంటే పార్టీలోతనను జీరో చేసే కుట్ర జరుగుతుందని చెబుతోందని అర్థం చేసుకోవచ్చు. తాను కాంగ్రెస్ పార్టీతో ఆరుగురు ఎమ్మెల్యేలను తీసుకొని వెళ్తానని పత్రికల్లో వచ్చిన వార్తలను ఖండించడమే కాకుండా పార్టీలో జరుగుతున్న పరిణామాలను కవిత తన చిట్ చాట్ ద్వారా బహిర్గతం చేశారు. తనను టార్గెట్ చేస్తోంది కుటుంబ సభ్యులే అని అది కేటీఆరే అని స్పష్టత ఇచ్చేలా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయి. అయితే ఈ పరిణామాలు చివరకు ఎలా దారి తీస్తాయో మాత్రం వేచి చూడాల్సిందే.

# పీఓకేపై కేంద్ర ప్రభుత్వం సంచలనం

భారత్ తో తమకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు ప్రతి ఒక్క పాక్ ఆక్రమిత కాశ్మీర్ పౌరుడూ భావిస్తోన్నాడని అన్నారు.దేశ రాజధానిలో ఏర్పాటైన సీఐఐ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు రాజ్ నాథ్ సింగ్. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ అంశాన్నీ ప్రస్తావించారు. పాకిస్తాన్ తో తలెత్తిన ఉద్రిక్తతలు, యుద్ధ వాతావరణం నేపథ్యంలో కేంద్రం తీసుకున్న చర్యల గురించి వివరించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రజలు భారత్ వైపే ఉన్నారని, వారిని కొంతమంది తప్పుదారి పట్టించారని, అలాంటి వాళ్ల సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని రాజ్ నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. అక్కడ నివసిస్తోన్న భారత సోదరుల పరిస్థితి మహారాణా ప్రతాప్ తమ్ముడు శక్తి సింగ్ మాదిరిగానే ఉంటోందని పేర్కొన్నారు. భారతదేశం ఎప్పుడూ శాంతియుత వాతావరణాన్నే కోరుకుంటుందని, ప్రజల మధ్య ప్రేమ, ఐక్యత ఏర్పడటానికి ప్రాధాన్యత ఇచ్చిందని వివరించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్ లో ఓ భాగమని తిరిగి చెప్పారు రాజ్ నాథ్ సింగ్. తాను భారత్ లో విలీనం అయ్యానంటూ పీఓకే ప్రకటించుకునే రోజు ఎంతో దూరంలో లేదని తాను బలంగా నమ్ముతున్నానని చెప్పారు. భారత్ లో పాక్ ఆక్రమిత కాశ్మీర్ విలీనం ఈ దేశ సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక శ్రేయస్సుపై ఆధారపడి ఉంటుందని రాజ్ నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. ఉగ్రవాద కార్యకలాపాలను నిర్వహించడం ఎంత ప్రమాదకరమో పాకిస్తాన్ కు తెలిసి వచ్చి ఉంటుందని ఆయన అన్నారు. పాకిస్తాన్ దానికి తగిన భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వచ్చిందని, భవిష్యత్తులోనూ ఇలాంటి పరిస్థితి తలెత్తుతుందని ఆ దేశం గ్రహించిందని అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ వ్యూహాన్ని మార్చామని, ఉగ్రవాదులపై దాడులకు సరికొత్త నిర్వచనాన్ని ఇచ్చామని ఆపరేషన్ సింధూర్ ను ఉద్దేశించి చెప్పారు.

# ట్రంప్ కు భయపడి యుద్ధం ఆపారు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి, పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ప్రధాని మోదీ అర్థాంతరంగా నిలిపివేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశ భద్రత విషయంలో ప్రధాని మోదీ తీరుపై పలు ప్రశ్నలు సంధించారు. గురువారం మేడ్చల్ నియోజకవర్గంలో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జై హింద్ యాత్ర' అనంతరం నిజాంపేటలో జరిగిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరించాం. యుద్ధం చేయాలంటే ధైర్యం, దెబ్బమస, సరైన యుద్ధతంత్రం ఉండాలి. కేవలం నాలుగు రోజులు యుద్ధం చేసి, మధ్యలోనే ఎందుకు ఆపేశారో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభించే ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం, యుద్ధాన్ని నిలిపివేసే సమయంలో ఎందుకు సంప్రదించలేదని ఆయన నిలదీశారు. "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపించానని ప్రకటించారు. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు? ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం, మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెడతారా?" అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో ఇందిరా గాంధీ ప్రదర్శించిన ధైర్యాన్ని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. "భారత్ వైపు కన్నెత్తి చూస్తే కనుగుడ్లు పీకేస్తామని చైనాను ఇందిరాగాంధీ హెచ్చరించారు. నాడు యుద్ధం ఆపాలని అమెరికా అధ్యక్షుడు బెదిరించినా ఇందిరా గాంధీ లొంగలేదు. అలాంటి యుద్ధతంత్రాన్ని ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటున్నారు" అని అన్నారు. పాకిస్తాన్‌కు సరైన గుణపాఠం చెప్పాలంటే సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)ను స్వాధీనం చేసుకోవాలని తాము మోదీకి సూచించామని తెలిపారు. 1971 యుద్ధంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాకిస్తాన్‌ను ఓడించిందని గుర్తుచేశారు. "మేం నిర్వహించిన ఈ యాత్ర ఎన్నికలు, ఓట్ల కోసం కాదు. సైనికుల ఆత్మస్థైర్యం, దేశ ఆత్మగౌరవం నిలబెట్టడం కోసం. బలూచిస్తాన్ విడగొట్టి మరో దేశంగా చేయమంటే అది చేతకాదు కానీ, కాంగ్రెస్‌ను విమర్శిస్తారు. యుద్ధంలో ఎన్ని రఫేల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పాలి" అని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. పాకిస్తాన్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో నడవాలని ప్రధానికి హితవు పలికారు. దేశానికి రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని, ప్రధాని మోదీ కాలం చెల్లిన రూపాయి అని వ్యాఖ్యానించారు. ఈ జై హింద్ యాత్ర బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజినీరింగ్ కాలేజీ నుంచి నిజాంపేట్ కార్పొరేషన్ వరకు సాగింది. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడించినా, 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరి ప్రజలు ఎంపీగా గెలిపించారని, ఆ తర్వాత తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ప్రజల ముందుకొచ్చానని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

# రక్షణ కొనుగోళ్ల జాప్యంపై ఎయిర్ చీఫ్ మార్షల్ తీవ్ర ఆందోళన

పరిజ్ఞానంతో చేపడుతున్న ప్రాజెక్టులు ఆలస్యం అవుతుండటం పట్ల ఆయన అసంతృప్తి వెలిబుచ్చారు. "చాలాసార్లు, కాంట్రాక్టులపై సంతకాలు చేసేటప్పుడే ఆ వ్యవస్థలు ఎప్పటికీ మన చేతికి రావని మాకు తెలుస్తుంది. కాలపరిమితులు పెద్ద సమస్య. ఒక్క ప్రాజెక్టు కూడా సమయానికి పూర్తయినట్లు నాకు గుర్తులేదు. సాధించలేని దాని గురించి మనం ఎందుకు వాగ్దానం చేయాలి?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు.తేలికపాటి యుద్ధ విమానం (ఎల్‌సీఏ) తేజస్ ఎంకే1ఏ కార్యక్రమాన్ని ఉదాహరణగా చూపుతూ, 2021 ఫిబ్రవరిలో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)తో రూ. 48,000 కోట్ల విలువైన ఒప్పందం కుదిరినప్పటికీ, ఆర్డర్ చేసిన 83 విమానాల్లో ఒక్కటి కూడా ఇప్పటివరకు అందలేదని ఆయన తెలిపారు. వాస్తవానికి, వీటి డెలివరీ 2024 మార్చిలోనే ప్రారంభం కావాల్సి ఉంది. "తేజస్ ఎంకే1 డెలివరీలు ఆలస్యమయ్యాయి. తేజస్ ఎంకే2 నమూనా ఇంకా బయటకు రాలేదు. 'అమ్కా' స్టెల్త్ యుద్ధ విమానానికి సంబంధించి కూడా ఇంకా నమూనా సిద్ధం కాలేదు" అని ఎయిర్ చీఫ్ మార్షల్ వివరించారు."మనం కేవలం భారత్‌లో తయారు చేయడం గురించే కాదు. డిజైనింగ్ గురించి కూడా మాట్లాడాలి. దళాలకు, పరిశ్రమలకు మధ్య నమ్మకం ఉండాలి. మనం చాలా పారదర్శకంగా ఉండాలి. ఒకసారి దేనికైనా కట్టుబడితే, దాన్ని అందించాలి. మేక్ ఇన్ ఇండియా కోసం వాయుసేన తన వంతు కృషి చేస్తోంది" అని ఆయన అన్నారు. "భవిష్యత్తుకు సిద్ధంగా ఉండాలంటే, మనం వర్తమానానికి కూడా సిద్ధంగా ఉండాలి. పదేళ్లలో పరిశ్రమల నుంచి మనకు ఎక్కువ ఉత్పత్తి రావచ్చు. కానీ ఈ రోజు మనకు అవసరమైనవి ఈ రోజే కావాలి. మనం తక్షణమే కార్యాచరణను వేగవంతం చేయాలి. మన దళాలను శక్తిమంతం చేయడం ద్వారానే యుద్ధాల్లో గెలుస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.

సీఐఐ వార్షిక వాణిజ్య సదస్సులో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా పాల్గొన్న కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, "'ఆపరేషన్ సిందూర్' అనేది దేశానికి దక్కిన గొప్ప విజయం. దీనిని అత్యంత ప్రణాళికాబద్ధంగా, వృత్తి నైపుణ్యంతో అమలు చేశాం. మేము సత్య మార్గంలో నడిచాం. అందుకే దైవం కూడా మాకు అండగా నిలిచాడని నేను నమ్ముతున్నాను" అని తెలిపారు.ఈ కచ్చితమైన దాడుల ద్వారా భవిష్యత్ రక్షణ అవసరాలు, వ్యూహాలపై భారత్‌కు స్పష్టమైన అవగాహన ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. "యుద్ధ స్వరూపం నిరంతరం మారుతోంది. ప్రతిరోజూ నూతన సాంకేతికతలు అందుబాటులోకి వస్తున్నాయి. ప్రస్తుతం మన యుద్ధ తంత్రాలలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. 'ఆపరేషన్ సిందూర్' మనం భవిష్యత్తులో ఏ దిశగా పయనించాలో, మనకు ఎలాంటి వనరులు అవసరమో స్పష్టం చేసింది. అందువల్ల, మన ఆలోచనా విధానంలో కూడా మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా ఇప్పటికే కృషి జరుగుతోంది. ఇప్పటివరకు ఎదురైన సవాళ్లను విజయవంతంగా అధిగమించగలిగాం కాబట్టి, భవిష్యత్తులో కూడా దేశానికి అవసరమైన సేవలు అందిస్తామని నేను విశ్వసిస్తున్నాను" అని అమర్ ప్రీత్ సింగ్ వివరించారు."మనం ఎలాంటి కార్యకలాపాలు చేపట్టినా, వాయుశక్తి లేకుండా చేయలేం. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ఇది చాలా బాగా నిరూపితమైంది" అని అన్నారు. "అధునాతన మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ)లో ప్రైవేటు పరిశ్రమల భాగస్వామ్యానికి కూడా అనుమతి లభించింది. ఇది చాలా పెద్ద ముందడుగు. ప్రైవేటు పరిశ్రమలపై దేశానికి ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనం. భవిష్యత్తులో మరిన్ని పెద్ద విషయాలకు ఇది మార్గం సుగమం చేస్తుందని నేను కచ్చితంగా నమ్ముతున్నాను" అని ఆయన పేర్కొన్నారు. కేవలం భారతదేశంలో ఉత్పత్తి చేయడం గురించి మాత్రమే కాకుండా, భారతదేశంలోనే రూపకల్పన చేయడం, అభివృద్ధి చేయడం కూడా ప్రారంభించాలని ఆయన పిలుపునిచ్చారు.

# మన జెండా పీకేస్తాం అన్నోళ్లు అడ్రస్ లేకుండా పోయారు

అమీన్ పీర్ దర్గా, మరియాపురం చర్చి నెలకొన్న పుణ్యభూమి కడప. పౌరుషం, ఆత్మీయతలను కలగలిపి మహిళలను గౌరవించి గొప్పనేల కడప. కడప మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు సైన్యం గర్జించింది, దేవుని గడప కడపలో పసుపు పండగ జరుపుకోవడం మన అదృష్టం. 2024లో మాస్ విక్టరీ సాధించాం, రికార్డులు బద్దలు కొట్టాం చరిత్రను తిరగరాసాం. 94 పర్సెంట్ స్ట్రైక్ రేట్...164 అవుటాఫ్ 175. ఇది కేవలం రికార్డ్ కాదు ఆల్ టైం రికార్డ్. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటుదెబ్బ. జెండా పీకేస్తాం అన్నారు, పార్టీ కార్యాలయానికి టు లెట్ బోర్డు పెట్టుకున్నారు. పార్టీ లేకుండా చేస్తామన్నోళ్లు అడ్రెస్స్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు, ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేసారు, ఎన్నికల్లో ప్రజలు ఫుట్ బాల్ ఆడుకున్నారు. ఏ తప్పు చేయని మన అధినేతను అరెస్ట్ చేసారు, ప్రజలు వాళ్ళ నాయకుడిని ప్యాలస్ లో పెట్టి తాళం వేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, గౌరవ మంత్రులు, గౌరవ ఎమ్మెల్యేలు, 82 బ్యాచ్ సీనియర్ నాయకుల దగ్గర నుండి 2025 బ్యాచ్ జూనియర్లకు, ప్రజలకు, అందరి కంటే ముఖ్యం, ఎత్తిన జెండా దించకుండా, మడమ తిప్పకుండా తెలుగుదేశం పార్టీకి కాపలా కాస్తున్నప్రాణసమానమైన కార్యకర్తలకు నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

**- దేవుని గడప సాక్షిగా ప్రజలకు 4ప్రశ్నలు**

దేవునికడప సాక్షిగా ఇక్కడి ప్రజలను నాలుగు ప్రశ్నలను అడగాలనుకుంటున్నా. 1). తల్లిని చెల్లిన మెడబట్టి బయటకు గెంటిదెవరు? 2). సొంత బాబాయిని గొడ్డలిపోటుతో లేపేసిందెవరు? 3). జె-బ్రాండ్స్ తో పేదల రక్తం తాగిందెవరు? 4). బల్లకింద రెడ్ బటన్ నొక్కి ప్రజలను బాదిందెవరు?

**- సీబీఎన్ అంటే ఒక బ్రాండ్**

తెలుగు వారిని ప్రపంచ పటంలో పెట్టింది మన బ్రాండ్ సీబీఎన్. అప్పుడు ఐటీ, ఇప్పుడు ఏఐ. అప్పుడు హైటెక్ సిటీ, ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ. అప్పుడు సైబరాబాద్, ఇప్పుడు అమరావతి. అప్పుడు రూ.200 పెన్షన్ ను రూ. రెండు వేలు చేసింది మన సీబీఎన్, ఇప్పుడు పెన్షన్ ను రూ.నాలుగు వేలు చేసింది కూడా మన సీబీఎన్. అన్న క్యాంటిన్లు, డ్వాక్రా, దీపం, పేదల చిరునవ్వు మన సీబీఎన్. సీబీఎన్ అంటే డెవెలప్మెంట్, సీబీఎన్ అంటే సంక్షేమం, సీబీఎన్ అంటే మానవత్వం. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు ట్రెండ్ సెట్ చేస్తారు. సినిమా స్క్రీన్ అయినా పొలిటికల్ స్క్రీన్ అయినా ఆయనే లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, ఆయనే కృష్ణుడు, ఆయనే భీముడు, ఆయనే అర్జునుడు, ఆయనే కర్ణుడు, ఆయనే ప్రజల గుండెల్లో దేవుడు.

**- కూటమి అన్న తర్వాత చిన్న చిన్న సమస్యలు ఉండడం సహజం**

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నారు. ప్రధాని మోదీ మన రాష్ట్రానికి పూర్తి సహకారం అందిస్తున్నారు. మనం అడిగిన ప్రతి కోరిక తీరుస్తున్నారు. మనకు అహంకారం ఉండకూడదు, అహంకారం విర్రవీగిన గత పాలకుల 151 సీట్లు 11 అయ్యాయి. అందుకే నేల మీద ఉండి ప్రజలకు సేవ చెయ్యాలి. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్టు పనిచేయాలి. చిన్న కుటుంబంలోనే సమస్యలు ఉంటాయి. కూటమి అన్న తరువాత చిన్న చిన్న సమస్యలు ఉండటం సహజం. ఇగోలు పక్కన పెట్టి అందరిని కలుపుకొని పనిచేయాలి. రాసి పెట్టుకోండి విడాకులు ఉండవు. రాష్ట్రం బాగుపడాలి, ప్రజలు సంతోషంగా ఉండాలి అంటే మనం కలిసి ఉండాల్సిందే అని నారా లోకేశ్ వివరించారు.

# మా వాళ్లు బీఆర్ఎస్‌తో కుమ్మక్కయ్యారు

విషయాలు నిజమేనని రాజాసింగ్ ధ్రువీకరించడం, ఆయన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. రాజాసింగ్ తన వ్యాఖ్యల్లో బీజేపీ నాయకుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'పెద్ద ప్యాకేజీ వస్తే భాజపా నేతలు భారాసతో కలిసిపోతారు' అని ఆయన సంచలన ఆరోపణ చేశారు. అంతేకాకుండా 'బీజేపీ అభ్యర్థులు ఎక్కడి నుంచి పోటీ చేయాలో బీఆర్ఎస్ వాళ్లే డిసైడ్ చేస్తారు. గతంలోనూ ఇదే జరిగింది. అందుకే భాజపా నష్టపోయింది' అని కుండబద్దలు కొట్టారు. ప్రతి ఎన్నికల్లోనూ తమ పార్టీ నాయకులు ఇతర పార్టీలతో కుమ్మక్కయ్యారని దీనివల్లే బీజేపీకి తీవ్ర నష్టం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీజేపీ ఎందుకు అధికారంలోకి రాలేకపోయిందో ఆలోచించుకోవాలని రాజాసింగ్ సొంత పార్టీ నేతలను ఉద్దేశించి అన్నారు. 'వాస్తవానికి ఎప్పుడో రావాల్సింది. ఇతర పార్టీల నేతలతో మా నేతల కుమ్మక్కు అందరికీ తెలుసు' అని ఆయన నిర్మొహమాటంగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు బీజేపీ అంతర్గత రాజకీయాల్లో తీవ్ర దుమారానికి దారితీసే అవకాశం ఉంది. కవిత ఎపిసోడ్, ఢిల్లీ లిక్కర్ కేసులో ఆమె అరెస్టు, ఆ తర్వాత బెయిల్ వంటి పరిణామాలు రాష్ట్ర రాజకీయాలను వేడెక్కించాయి. ఈ నేపథ్యంలో కవిత ఆఫ్ ది రికార్డులో మాట్లాడిన విషయాలపై రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు బీజేపీలో కొన్ని వర్గాల అసంతృప్తిని, అంతర్గత విభేదాలను బట్టబయలు చేశాయి.రాజాసింగ్ వ్యాఖ్యలు కేవలం బీజేపీ అంతర్గత అంశాలు మాత్రమే కాకుండా తెలంగాణ రాజకీయాలపై కూడా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. బీఆర్ఎస్ నాయకులతో బీజేపీలోని కొందరు నేతల 'కుమ్మక్కు' అన్న రాజాసింగ్ ఆరోపణలు, ముఖ్యంగా తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, భవిష్యత్ ఎన్నికల నేపథ్యంలో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ప్రతిపక్షాల మధ్య ఉన్న అంతర్గత అవగాహన, తెరవెనుక ఒప్పందాలు అనే ఆరోపణలు కొత్తవి కానప్పటికీ అధికార పార్టీలో కీలక నాయకుడిగా ఉన్న ఎమ్మెల్యే ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇది తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మరింత ఆసక్తికరంగా మారుస్తుంది. రాజాసింగ్ వ్యాఖ్యల అనంతరం బీజేపీ అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది ఇతర పార్టీలు దీనిపై ఎలా స్పందిస్తాయో చూడాలి.

# తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక నియామకాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పలు ముఖ్యమైన కమిటీలను నియమిస్తూ ఏఐసీసీ గురువారం ఢిల్లీలో ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలు, పార్టీ వ్యూహరచన వంటి కీలక అంశాలను పర్యవేక్షించేందుకు 22 మంది సభ్యులతో రాజకీయ వ్యవహారాల కమిటీని ఏఐసీసీ నియమించింది. దీనితో పాటు, పార్టీకి దిశానిర్దేశం చేసేందుకు, కీలకమైన సలహాలు అందించేందుకు 15 మంది అనుభవజ్ఞులతో కూడిన సలహా కమిటీని కూడా ఏర్పాటు చేసింది. వీటితో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియకు సంబంధించి పార్టీ పరంగా వ్యవహారాలు చూసేందుకు ఏడుగురు సభ్యులతో డీలిమిటేషన్ కమిటీని నియమించింది. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'సంవిధాన్ బచావో ప్రోగ్రామ్'ను తెలంగాణలో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు 16 మందితో ప్రత్యేక కమిటీని, పార్టీలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఏవైనా ఉల్లంఘనలు జరిగితే చర్యలు తీసుకునేందుకు ఆరుగురు సభ్యులతో క్రమశిక్షణా చర్యల కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు ఏఐసీసీ తమ ప్రకటనలో స్పష్టం చేసింది.

# ధైర్యముంటే రేపే ఎన్నికలు నిర్వహించండి

కోల్కతా (ప్రశ్న న్యూస్) పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది కంటే తక్కువ సమయం ఉన్న తరుణంలో, రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మధ్య మాటల తూటాలు పేలాయి. అలీపుర్‌దువార్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. టీఎంసీ సర్కార్ "క్రూరమైనదని", అవినీతి ఊబిలో కూరుకుపోయిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో హింస, అరాచకం, నిరుద్యోగం పెట్రేగిపోయాయని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రధాని ఆరోపణలపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అంతే ఘాటుగా బదులిచ్చారు. ప్రధాని వ్యాఖ్యలు దిగ్భ్రాంతికి గురిచేశాయని, ఉగ్రవాదంపై దేశం ఐక్యంగా పోరాడుతున్న తరుణంలో, ఆపరేషన్ సిందూర్ వంటి సున్నితమైన అంశాలను బీజేపీ రాజకీయం చేయడం తగదని మండిపడ్డారు. ధైర్యముంటే రేపే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ప్రధానికి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రజలు తన వెంటే ఉన్నారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ముర్షిదాబాద్, మాల్దాలలో జరిగిన మత ఘర్షణలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇవి నిదర్శనమని మోదీ అన్నారు. బెంగాల్ అనేక సంక్షోభాలతో సతమతమవుతోందని, ఉపాధ్యాయ నియామక కుంభకోణం వేలాది కుటుంబాల భవిష్యత్తును నాశనం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విషయంలోనూ న్యాయస్థానాలు జోక్యం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. ఉగ్రవాదులకు సిందూరం శక్తిని చూపించామని, పాకిస్థాన్ ఉగ్రవాదానికి మాత్రమే ఆశ్రయం కల్పిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. మరోవైపు, మమతా బెనర్జీ మాట్లాడుతూ, తమది మానవతా ప్రభుత్వమని, బీజేపీ విధానాలు విభజనవాదంతో కూడుకున్నవని ఆరోపించారు. మాల్దా, ముర్షిదాబాద్ అల్లర్లకు బీజేపీనే కారణమని ఆమె ప్రత్యారోపణ చేశారు. ఈ పరస్పర విమర్శలు, సవాళ్లతో బెంగాల్ రాజకీయాలు మరింత రసకందాయంలో పడ్డాయి.

# వైనాట్లు,గొడ్డలి పోట్లు మన రాజకీయం కాదు

తరమికొడదామన్నారు. భారతదేశం టెర్రిస్టులపై ఆపరేషన్ సింధూర్ చేసినట్లుగానే ఆర్థిక ఉగ్రవాదులను 'ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్'తో రాజకీయల్లో లేకుండా చేద్దామన్నారు. పార్టీ ఎలా ఉండాలో, పాలన ఎలా ఉండాలో చెప్పడంలో టీడీపీ ప్రస్థానం ఒక ఒక కేస్ స్టడీగా పాలకులు ఎలా ఉండకూడదో, పార్టీ ఎలా నడపకూడదో వైసీపీ ఒక కేస్ స్టడీగా చంద్రబాబు పేర్కొన్నారు. వైసీపీని అడ్రస్ లేకుండా చేస్తామన్న చంద్రబాబు టీడీపీ కార్యకర్తల త్యాగం, పోరాటాల ఫలితంగానే ఈ ప్రజాపాలన వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి మహానాడు దేవుని గడపలో జరిగింది. రెస్పాన్స్ అదిరిందని, సూపర్ హిట్ అయ్యిందని చంద్రబాబు తెలిపారు.గత ఏడాది మే 2వ తేదీన ప్రజాగళం ఎన్నికల సభ కోసం కడపకు వచ్చానని, ఆ రోజు సభలో కడప రాజకీయం మారుతోంది, కడప గడపలో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పానని, అది అక్షరాలా నిజమైందన్నారు. అభివృద్ధి-సంక్షేమం-సంపద సృష్టి నిరంతరం చేస్తూ, మెరుగైన జీవన ప్రమాణాలు అందించే విధానంతో అడుగులు వేస్తున్నామన్నాకు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టీడీపీ అన్నారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాలకు, భూ మాఫియాలకు ప్రజలు అల్లాడిపోయారని, తన రాజకీయ జీవితంలో ఈ స్థాయి భూ సమస్యలు ఎప్పుడూ చూడలేదని చంద్రబాబు తెలిపారు. పేదలను దోచుకునేందుకు 22ఏ ను అస్త్రంగా చేసుకున్నారని, ఆస్తులను వివాదాల్లోకి నెట్టారని గుర్తుచేశారు. అధికారంలోకి రాగానే ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశామని, కొత్తగా యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చామని తెలిపారు. రాబోయే మహానాడు కల్లా భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతోనే ఢిల్లీలో పరపతి పెరిగిందని, కేంద్ర సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నట్లు చంద్రబాబు తెలిపారు. పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టామని, 2027 డిసెంబర్ లోగా పోలవరం పూర్తిచేసే బాధ్యత తనదని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ సెంటిమెంట్ కాపాడామని, రైల్వే జోన్ ఏర్పాటయ్యేలా చూశామని తెలిపారు. అమరావతికి రూ. 15 వేల కోట్లు సమకూర్చేందుకు కేంద్రం సహకరించిందన్నారు. ఇంటింటికీ నీళ్లు అందించాలనేది ప్రధాని మోదీ ఆలోచన అన్నారు. యువశక్తికి అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేస్తారని తాను బలంగా నమ్ముతానని చంద్రబాబు తెలిపారు. అందుకే ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజు నుంచే 20 లక్షల ఉద్యోగాల కల్పిస్తామని చెప్పామన్నారు. దాని కోసమే కష్టపడుతున్నానన్నారు. రూ. 7 లక్షల 50 వేల కోట్ల 6 లక్షలమందికి ఉద్యోగాల కోసం పెట్టుబడులు వచ్చాయని, మీ రాష్ట్రంలో భూతం ఉంది. రావాలంటే భయమేస్తోందని కొందరు పారిశ్రామికవేత్తలు అన్నారని, ఆ భూతాన్ని భూ స్థాపితం చేస్తున్నామని భరోసా ఇచ్చానన్నారు. నూతనంగా తీసుకువచ్చిన 20కు పైగా పాలసీలతో ఫలితాలు వస్తున్నాయన్నారు.రాయలసీమ అంటే రాళ్ల సీమ కాదు, రాయలసీమను రాష్ట్రానికి ఒక మణిహారంగా మారుస్తామన్నారు. రాయల సీమ అభివృద్ధికి ప్రధాన అడ్డంకి ఫ్యాక్షనే అని నాడే గుర్తించామని, సీమ గడ్డపై ఫ్యాక్షన్ ఉండకూడదని కఠినంగా వ్యవహరించానన్నారు. రాయల సీమ అభివృద్ధికి మన దగ్గర ప్రత్యేక బ్లూప్రింట్ ఉందన్నారు. విద్యాసంస్థలు, ఇరిగేషన్, హార్టికల్చర్, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, టూరిజం, హైవేలు, పారిశ్రామిక కారిడార్లు, ఇండస్ట్రియల్ నోడ్ లతో సీమలో ఏ జిల్లాకు ఏం చెయ్యాలో పక్కా ప్రణాళిక ఉందన్నారు. ఇప్పటికే తిరుపతిలో ఐఐటీ, ఐఐఎస్ఈఆర్, ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, కర్నూలు ఉర్దూ యూనివర్సిటీ, ఐఐటీ-డీఎం, అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ, నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ వంటి సంస్థలు తెచ్చామన్నారు. ఈ మహానాడులో తీర్మానించుకున్న 6 శాసనాలతో నూతనత్వాన్ని, కొత్త నాయకత్వాన్ని తెచ్చామని చంద్రబాబు తెలిపారు. ఈ శాసనాలను తూచా తప్పకుండా అమలుచేసి తిరుగులేని ఫలితాలు సాధిద్దామన్నారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని సాధించే క్రమంలో ప్రతీ ఏడాది ఏం చేశామో చెపుతామన్నారు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టించి , కనీస అవసరాలు తీర్చుతామన్నారు. కార్యకర్తే అధినేత అని మరోసారి చెప్పారు. కార్యక్రమం చివరిలో కోడూరు నుంచి సైకిల్‌పై వచ్చి మహానాడుకు హాజరైన కార్యకర్తను సీఎం సన్మానించారు. ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి విజ్ఞప్తి మేరకు కడపకు తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు, బుగ్గవంక చెరువు అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# ఉమ్మడి వరంగల్ కలెక్టర్ల పనితీరుపై అసంతృప్తి

జూన్ 6వ తేదీలోగా అర్హులైన వారి పూర్తి జాబితాను తయారు చేయాలని ఆయన గడువు విధించారు. కేవలం జాబితా మాత్రమే కాకుండా, సంబంధిత ప్రొసీడింగ్స్ కాపీలను కూడా జతచేసి అందించాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. అదేవిధంగా, వ్యవసాయ సీజన్ సమీపిస్తున్న తరుణంలో రైతులను తీవ్రంగా నష్టపరిచే నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల బెడదపై కూడా మంత్రి దృష్టి సారించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు లేదా ఎరువులు విక్రయిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నకిలీ దందాను సమర్థవంతంగా అరికట్టేందుకు పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

# ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

విచారణకు సహకరించకపోవడంతో ఆయనను ప్రకటిత నేరస్తుడిగా ప్రకటించడానికి అన్ని ఏర్పాట్లు అయిపోయాయి. పాస్ పోర్టు రద్దు చేశారు. డిపోర్టేషన్ ఏర్పాట్లు చేస్తున్నారు. తనకు రాజకీయ ఆశ్రయం కల్పించాలని అమెరికాలో ఆయన పెట్టుకున్న పిటిషన్లను అక్కడి కోర్టులు కొట్టేశాయి. దీంతో అన్ని దారులు మూసుకుపోయినట్లయింది. చివరికి తన పాస్ పోర్టు ఇప్పిస్తే తానే వస్తానని పాస్ పోర్టు ఇచ్చిన మూడు రోజుల్లో ఇండియాకు వస్తానని చెప్పి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టు ఆయనకు చాన్సిచ్చింది. పాస్ పోర్టు ఇవ్వాలని కేంద్రం ఆదేశించింది. మూడు రోజుల్లో ప్రభాకర్ రావు ఇండియాకు రానున్నారు. ఇప్పటికే శ్రవణ్ రావు అనే మరో నిందితుడు కూడా ఇండియాకు వచ్చారు. అయనను పలుమార్లు ప్రశ్నించారు. వేరే కేసులో అరెస్టు చేశారు. గతంలో వీరిద్దరూ ఇండియాకు వచ్చిన మరుక్షణం కేసీఆర్ ను అరెస్టు చేస్తామని సీఎం రేవంత్ ప్రకటించారు. వీరిని బీజేపీ కాపాడుతోందని ఆరోపించారు.

ఇప్పుడు ఆ ఇద్దరిలో ఒకరు వచ్చేశారు మరొకరు వస్తున్నారు. ట్యాపింగ్ కేసులో అంతా ప్రభాకర్ రావు , కేసీఆర్ చెప్పినట్లే చేశామని ఇతర నిందితులు చెప్పారు. చాలా కాలం అరెస్ట్ అయి వారంతా బెయిల్ పై బయటకు వచ్చారు. ఇప్పుడు ప్రభాకర్ రావు చెప్పే విషయాలు కీలకం కానున్నాయి.

# డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది

# జూన్ మధ్య బంగ్లాదేశ్‌లో ఎప్పుడైనా ఎన్నికలు

**న్యూ ఢిల్లీ :** పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. ముహమ్మద్ యూనస్ సారథ్యంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంపై స్థానికంగా ఒత్తిడి పెంచింది. డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని పలు పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వేలాది మంది యువజనులు, బీఎన్‌పీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా నిరసన చేపడుతున్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ ఎన్నికలపై ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ స్పందించారు. ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది (2026) జూన్ మధ్య ఎప్పుడైనా ఎన్నికలు జరగొచ్చని చెప్పారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న యూనస్.. టోక్యోలో నిర్వహించిన ఓ పబ్లిక్ ర్యాలీలో ఈ మేరకు ప్రకటన చేశారు. కొన్ని సంస్కరణలు చేపడుతున్నట్లు చెప్పారు. సంస్కరణల అమలు తీరును బట్టి ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది జూన్ మధ్యలో ఎన్నికలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. గతేడాది బంగ్లాలో రాజకీయ అస్థిరత నెలకొన్న విషయం తెలిసిందే. ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారింది. వేలాది మంది నిరసనకారులు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రజా ఉద్యమానికి జడసి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి దేశం వీడారు. దీంతో రంగంలోకి దిగిన ఆర్మీ దేశాన్ని తమ చేతుల్లోకి తీసుకుంది. ఆ తర్వాత బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ అడ్వయిజర్‌గా నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ బాధ్యతలు చేపట్టారు. గతేడాది ఆగస్టు 8న ఆయన తాత్కాలిక ప్రభుత్వాధినేతగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ దేశంలో మళ్లీ రాజకీయ సంక్షోభం రాజుకుంటున్నది. తన పదవికి రాజీనామా చేస్తానని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మొహమ్మద్



యూనస్ హెచ్చరించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఆర్మీ చీఫ్‌కి వ్యతిరేకంగా మరో ఉద్యమాన్ని నిర్వహించాలన్న ఆలోచనతోనే యూనస్ రాజీనామా బెదిరింపులు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ప్రస్తుత రాజకీయ వాతావరణం, నిరసనల మధ్య తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్న కారణంగానే రాజీనామా చేయాలని యూనస్ యోచిస్తున్నట్లు విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న నేషనల్ సిటిజన్ పార్టీ(ఎన్‌సీపీ) కన్వీనర్, విద్యార్థి ఉద్యమ నాయకులలో ఒకరైన నహీద్ ఇస్లామ్ బీబీసీకి తెలిపారు. డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది యువజనులు, బీఎన్‌పీ కార్యకర్తలు బుధవారం ఢాకాలో ప్రదర్శన నిర్వహించారు. డిసెంబర్ కల్లా జా తీయ ఎన్నికలు జరగాలని, వెంటనే ఇందుకు సన్నాహాలు ప్రారంభించాలని బీఎన్‌పీ తాత్కాలిక చైర్మన్ తారీఖ్ రెహ్మాన్ డిమాండు చేశారు. లండన్ నుంచి వర్చువల్‌గా ఆయన ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. యూనస్ ఆశీస్సులతో కొత్తగా విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పడిన నేషనల్ సిటిజెన్ పార్టీకి వ్యతిరేకంగా తమ బలాన్ని ప్రదర్శిస్తూ వేలాది మంది విద్యార్థులు నేటి ర్యాలీలో పాల్గొన్నారు.

## ‘గద్దర్ ఫిల్మ్ అవార్డుల’ను ప్రకటించిన ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వం ఈ సినిమా పురస్కారాలను ప్రకటించడం గమనార్హం. ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ స్మారకార్థం ఈ అవార్డులకు ఆయన పేరు పెట్టారు. ఈ అవార్డుల కోసం మొత్తం 1248 నామినేషన్లు వచ్చినట్లు జయసుధ తెలిపారు. వీటిని జ్యూరీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి విజేతలను ఎంపిక చేశారని వివరించారు. 2014 జూన్ నుండి 2023 డిసెంబర్ 31 వరకు విడుదలైన చిత్రాలకు సంబంధించి, ప్రతి ఏడాదీ ఒక ఉత్తమ చిత్రానికి అవార్డు ప్రకటిస్తున్నారు. అలాగే, 2014 నుండి 2023 మధ్య సెన్సార్ పూర్తి చేసుకున్న చిత్రాలను ఇతర కేటగిరీల కింద పరిగణనలోకి తీసుకున్నారు. ఇక 2024 సంవత్సరానికి సంబంధించి అన్ని విభాగాల్లోనూ అవార్డులను ప్రకటించారు. ఈ పురస్కారాల్లో తెలుగు చిత్రాలతో పాటు ఉర్దూ సినిమాలకు కూడా ప్రాధాన్యత కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటీనటులతో పాటు మొత్తం 21 మందికి వ్యక్తిగత, స్పెషల్ జ్యూరీ అవార్డులను అందించనున్నారు. వీటితో పాటు తెలుగు సినిమాకు సేవలందించిన లెజెండ్స్ గౌరవార్థం ఎన్టీఆర్, పైడి జయరాజ్, బీఎన్ రెడ్డి, నాగిరెడ్డి–చక్రపాణి, కాంతారావు, రఘుపతి వెంకయ్య వంటి వారి పేర్లతో ప్రత్యేక పురస్కారాలను కూడా ఏర్పాటు చేసినట్లు జయసుధ, దిల్ రాజు వెల్లడించారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు.

??2024 సంవత్సరానికి ప్రకటించిన కొన్ని ప్రధాన అవార్డులు:
మొదటి ఉత్తమ చిత్రం: కల్కి 2898 ఏడీ
రెండో ఉత్తమ చిత్రం: పొట్టేల్
మూడో ఉత్తమ చిత్రం: లక్కీ భాస్కర్
ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి: నివేతా థామస్ (35 ఇది చిన్న కథ కాదు)
ఉత్తమ దర్శకుడు: నాగ్ అశ్విన్ (కల్కి)
ఉత్తమ సహాయ నటుడు: ఎస్.జె. సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి: శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)
ఉత్తమ సంగీత దర్శకుడు: బీమ్స్ (రజాకార్)
ఉత్తమ నేపథ్య గాయకుడు: సిద్ శ్రీరామ్ (ఊరి పేరు భైరవకోన – ‘నిజమే నే చెబుతున్నా’ పాటకు)
ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయ ఘోషల్ (పుష్ప 2 – ‘సూసేకి అగ్గిరవ్వ కళ్లెత్తితే’ పాటకు)
ఉత్తమ హాస్య నటులు: సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా 2)
ఉత్తమ బాల నటులు: మాస్టర్ అరుణ్ దేవ్ (35 ఇది చిన్న కథ కాదు), బేబీ హారిక
ఉత్తమ గీత రచయిత: చంద్రబోస్ (రాజూ యాదవ్)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్: విశ్వనాథ్ రెడ్డి (గామి).

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

జూన్ 1న పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సన్నాహాలను పరిశీలించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం విజయవాడలో పర్యటించారు. మధురానగర్‌లోని 218వ నంబర్ రేషన్ దుకాణంలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన చౌకధరల దుకాణాల ఈ–పాస్, వెయింగ్ మెషీన్ల సేవా శిబిరాన్ని పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి మంత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని మళ్లీ చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. “గతంలో రేషన్ డీలర్లు కార్డుదారుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండి సేవలు అందించారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో, మనసుపెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలు అందించాలి,” అని మంత్రి సూచించారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లో కూడా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచి సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఐదో తేదీలోపే దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటివద్దకే సరుకులు చేరేలా డీలర్లు చొరవ చూపాలని కోరారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం ద్వారా కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ సాంకేతిక సమస్యలు తలెత్తినా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ ఆగకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రేషన్ డీలర్లు పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రేషన్ దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సరైన తూకంతో సరుకులు పంపిణీ చేయాలని, ధరలు, స్టాక్ వివరాల బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఈ–పాస్, వెయింగ్ మెషీన్ల మరమ్మతుల కోసం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ క్యాంపులను సద్వినియోగం చేసుకుని, సరుకుల పంపిణీకి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు, పౌరసరఫరాల శాఖ డీటీలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

### చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా

## పెండెం సర్వేశం, ఏకగ్రీవ ఎన్నిక

**జమ్మికుంట** తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పెండెం సర్వేశం ఎన్నికయ్యారు. హైదరాబాద్ (ముగ్దం మోహినుద్దీన్ భవన్) లో జరిగిన తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మునిసిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన పెండెం సర్వేశం రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా సర్వేశం గురువారం జమ్మికుంట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలో ఉండి కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నలను చిన్నచూపు చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పెట్టి చేనేత పరిశ్రమను దెబ్బతీసిందని ఇప్పటికైనా జిఎస్టి తొలగించాలని, రద్దు చేసిన చేనేత పథకాలను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు జరపాలని సహకార సంఘాల రుణాలతో సహా నేతన్నల కు అన్ని రకాల రుణాలను మాఫీ చేయాలని, సహకార సంఘాలకు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించలని కోరారు. పెద్దమొత్తంలో నిధులు కేటాయించి చేనేత కార్మికులకు చేతినిండా పనులు కలిగించి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లభించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు ఇల్లు నిర్మించుకోవడానికి రూ.6 లక్షలు ఇవ్వాలని, కార్మికులకు నెలకు రూ. 5000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత సమస్యల పరిష్కారానికి రానున్న కాలంలో కార్మికులను చైతన్య పరిచి ఉద్యమాలు చేస్తామని చెప్పుకొచ్చారు. తను ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర గౌరవధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనరసయ్య లతో పాటు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు జమ్మికుంట మండల చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు మాటేటి సమ్మయ్య, నాయకులు బొమ్మకంటి మహేంద్ర చారి, ఈవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

### ఋతు పరిశుభ్రతపై మహిళలకు

## డాక్టర్ సంధ్యారాణి,అవగాహన..



**జమ్మికుంట** గురువారం జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట పట్టణ పరిధిలోని మోత్కులగూడెం, లో అంతర్జాతీయ ఋతు శ్రావ పరిశుభ్రత దినోత్సవం మరియు యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యోగ పై మరియు ఋతుపరిశుభ్రతపై కిషోర బాలికలకు మరియు మహిళలకు డాక్టర్ సంధ్యారాణి, అవగాహన కల్పించినారు. ఈ సందర్బంగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ మహిళలు రుతు శ్రావ సమయంలో సరైన పౌష్టికాహారం తీసుకోవాలని కిషోర బాలికలకు మరియు మహిళలకు సూచించారు. రుతు శ్రావ సమయంలో మహిళలు కనీసం రోజుకు నాలుగైదు గంటలకొకసారి సానిటరీ ప్యాడ్స్ మార్చుకోవాలని, వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. బెల్లం, ఆకుకూరలు, ఖార్జుర, పాలు, పండ్లు, పెరుగు, గుడ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ అంతర్జాతీయ రుతు శ్రావ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో 5 రోజుల పాటు కిషోర బాలికలకు, మహిళలకు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో మరియు అన్ని గ్రామాలలో అవగహన కల్పించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, ఆరోగ్య విద్యాభోధకుడు , హెల్త్ సూపర్వైజర్ ఏ మోహన్ రెడ్డి, ఏఎన్ఎం లు అరుణ, సరళ , టి బి కోఆర్డినేటర్ తిరుపతి, సరిత, శైలజ ఆశా కార్యకర్తలు మరియు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు..

## పాస్ పోర్ట్ వచ్చిన మూడు రోజుల్లో ఇండియాకు రావాలి



**న్యూ ఢిల్లీ** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నింధితుడిగా ఉన్న మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. గురువారం ప్రభాకర్ రావు వేసిన పిటిషన్ ను విచారించిన కోర్టు.. ఆయనకు పాస్‌పోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. పాస్ పోర్ట్ వచ్చిన మూడు రోజుల్లో ఇండియాకు రావాలని.. విచారణకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావును ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణ వరకు ప్రభాకర్‌రావును అరెస్ట్ చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం.. తదుపరి విచారణ ఆగస్ట్ 5వ తేదీకి వాయిదా వేసింది. కాగా, ప్రస్తుతం అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావుకు అక్కడి కోర్టుల షాకిచ్చింది. తనపై రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని.. తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని కోరుతూ ప్రభాకర్ రావు వేసిన పిటిషన్ ను కోర్టు తిరస్కరించింది.

### కక్ష సాధింపు చర్యలకు

## పాల్పడుతున్న గుర్తింపు యూనియన్లు

**– టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి**

**కమాన్ పూర్** సింగరేణి సంస్థలో గెలిచిన యూనియన్లు హామీలు నెరవేర్చకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఆరోపించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి కక్ష సాధింపులకే పరిమితమైన యాని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. సింగరేణి సంస్థ ఆర్జి 3 ఒసిపి 2 గేట్ మిటింగ్ లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కార్మికులకు ఎన్నో రకాల హామీలను ఆశ చూపి ఎన్నికలలో గెలిచి సంవత్సరం కావస్తున్న ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేని, విమరార్శించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం లో పలుపురు చేరగా వారందరికీ యూనియన్ కండువాలు కప్పి సాధారంగా యూనియన్ లోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా రాజి రెడ్డి మాట్లాడుతూ ఇతర సంఘాలుకు సాధ్యం కాని ఎన్నో హక్కులను తాము సాదించామని తెలిపారు. మహిళలకు ఉద్యోగాలు, రూ.10లక్షల ఇంటి రుణం, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, 16 శాతం నుంచి 32 శాతంవరకు లాభాల వాటా ,క్వాటర్లకు ఏసీ సదుపాయం, 1% ఎలక్ట్రికల్ చార్జెస్ మినహాయింపు లాంటివి ఎన్నింటినో సాదించినట్లు పేర్కొన్నారు ఈ సమావేశంలో యూనియన్ ఆర్ జి త్రీ ఁ ఏపీఎ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంభయ్య ,, దేవ శ్రీనివాస్,అన్ని విభాగాల కమిటీ సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి హిమాయత్ నగర్ డివిజన్

## మహిళా అధ్యక్షురాలుగా జి. మాధవి



**హైద్రాబాద్** భారతీయ జనతా పార్టీ హిమాయత్ నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా జి. మాధవి నియమితులయ్యారు ఈ మేరకు బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకా దీపరెడ్డి మాదవిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్ లో బీజేపీ పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు మాధవి కృషి చేస్తారన్న ధీమా వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం రావడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం నూతనంగా డివిజన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన జి.మాధవి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి డివిజన్ అధ్యక్షురాలిగా అవకాశం కల్పించినందుకు పార్టీ మరియు నాయకత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళ తలుచుకుంటే సాధించినది ఏమీ లేదని అన్నారు. డివిజన్లో పార్టీ పటిష్టతకు తన శక్తి వంచన మేరకు కృషి చేస్తానన్నారు. బిజెపిలో మాత్రమే మహిళలకు న్యాయంజరుగుతుందనేది తన ద్వారా నిరూపితమైందని ప్రకటించారు. అందరిని కలువుకుపోతూ, అందరితో కలిసి డివిజన్లో పనిచేస్తానని ఆమె అన్నారు. అనంతరం నూతనంగా డివిజన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన జి.మాధవిమాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి డివిజన్ అధ్యక్షురాలిగా అవకాశం కల్పించినందుకు పార్టీ మరియు నాయకత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళ తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదని అన్నారు. డివిజన్లో పార్టీ పటిష్టతకు తన శక్తి వంచన మేరకు కృషి చేస్తానన్నారు. బిజెపిలో మాత్రమే మహిళలకు న్యాయంజరుగుతుందనేది తన ద్వారా నిరూపితమైందని ప్రకటించారు. అందరిని కలువుకుపోతూ, అందరితో కలిసి డివిజన్లో పనిచేస్తానని ఆమె అన్నారు.

## ఘనంగా వైఎస్ రాజారెడ్డి శత జయంతి



**పులివిందుల** పులివెందులలో రాజారెడ్డి ఘాట్ వద్ద ఏపీ సి సి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి నివాళు లర్పించారు. షర్మిల మాట్లాడుతూ రాజారెడ్డికి ఘనంగా నివాళులు అర్పించాం. రాజారెడ్డి అంటేనే ధైర్యం,సాహసం, పట్టుదల. సాహసానికి మారుపేరు రాజారెడ్డి వైయస్సార్ ను ప్రజా నాయకుడిగా రాజారెడ్డి తీర్చి దిద్దారు, వైయస్సార్ లెజెండ్ అయ్యారు అంటే రాజారెడ్డి ఇచ్చిన ప్రోత్సాహమే. రాజారెడ్డి ఒక ప్రజా నాయకుడు. ప్రజా సమస్యలపై రాజారెడ్డి కి ఎంతో చిత్త శుద్ధి ఉండేది. నేను దగ్గర నుంచి రాజారెడ్డి నీ చూశా. గంటల తరబడి ప్రజల సమస్యలు వినే వాడు. వాటిని పరిష్కారం అయ్యే వరకు నిద్ర పోయే వాడు కాదు. ప్రజల కోసం ఎన్నో విద్యాసంస్థలు కట్టించాడు. ప్రజలకు ఆసుపత్రి కూడా కట్టించి ఇచ్చాడు. ప్రజల కోసం ఇంత చేసిన రాజారెడ్డి ప్రజా నాయకుడు. రాజారెడ్డి బిడ్డలను ఎంతో బాగా చూసుకున్నాడు. తన ఆడబిడ్డలను సైతం ఎంతో బాగా చూసుకున్నాడు. రాజారెడ్డి స్ఫూర్తి మాకు ,నేటి తరానికి ఎంతో ఆదర్శం అని షర్మిలా రెడ్డి అన్నారు

### చిరునామా కనుగొనడంలో

## ఇబ్బందులకు ఇక చెక్!

**– ఆధార్ తరహాలో యూనిక్ నంబర్ కేటాయింపు**
**– ‘డిజిటల్ అడ్రస్ సిస్టమ్’ తేనున్న కేంద్ర ప్రభుత్వం**

**న్యూఢిల్లీ :** మహానగరాల్లో కొత్తవారు ఏదైనా ఒక అడ్రస్ కనుగొనడమంటే కత్తి మీద సాము చేయడం వంటిదే. గూగుల్ మ్యాప్ సైతం కచ్చితత్వంతో మనం కోరుకున్న చిరునామాకు మనలను తీసుకెళ్లలేకపోతున్నది. కొన్నిసార్లు మనం వెళ్లదలచుకున్న ప్రదేశాన్ని సమీపంలోని బండగుర్తు (ల్యాండ్‌మార్క్) ఆధారంగా కనుగొనాల్సి వస్తుంది. ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి ఇంటికి (చిరునామాకు) ఆధార్ తరహాలో ఓ ప్రత్యేకమైన డిజిటల్ గుర్తింపు నంబర్ ఇవ్వనున్నట్టు తెలిసింది. దీంతో ప్రతి భారతీయుడి నివాసానికి అధికారికమైన ఓ ప్రత్యేక గుర్తింపు నంబర్ (డిజిపిన్ నంబర్) లభించనుంది. తాను నివసిస్తున్న ప్రదేశానికి భవిష్యత్తులో ఇదే ఐడీ ప్రూఫ్‌గా మారనుంది. నివాసాలను, ప్రదేశాలను కచ్చితంగా, వేగంగా కనుగొనే లక్ష్యంగా ఈ ప్రత్యేక డిజిటల్ ఐడీ నంబర్ పంపిణీకి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్టు ఓ ఆంగ్ల పత్రిక వార్తా కథనాన్ని ప్రచురించింది. ప్రస్తుతమున్న భౌతిక చిరునామాలను డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) వ్యవస్థలో అనుసంధానం చేయడానికి కేంద్రం సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుతం దేశంలో అడ్రస్‌ల డాటాను నిర్వహించేందుకు ఓ ప్రామాణికమైన వ్యవస్థ అందుబాటులో లేదు. దీంతో ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని చాలామంది తప్పుడు అడ్రస్‌లతో మోసాలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఈ చిరునామాల డాటాకు సంబంధించి దేశంలో స్పష్టమైన నియమ నిబంధనలు అమలులో లేకపోవడంతో పలు ప్రైవేటు కంపెనీలు పౌరుల వద్ద వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి, వారి అనుమతి లేకుండానే ఇతరులతో పంచుకుంటున్నాయి. ప్రభుత్వం అమలుచేయనున్న కొత్త డిజిటల్ ఐడీలతో ఈ అక్రమాలన్నింటికీ అడ్డుకట్టవేయవచ్చని ఆ పత్రిక కథనం వివరించింది. డిజిటల్ ఐడీలతో పౌరుల వ్యక్తిగత వివరాలు వారి నియంత్రణలో ఉండిపోతాయి. ఎవరైనా ఆ వివరాలను పొందాలంటే ఇకపై సదరు వ్యక్తి అనుమతి ద్వారానే సాధ్యం కానుంది.

## కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న గుర్తింపు యూనియన్లు

**– టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి.**

**కమాన్ పూర్** సింగరేణి సంస్థలో గెలిచిన యూనియన్లు హామీలు నెరవేర్చకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఆరోపించారు.
ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి కక్ష సాధింపులకే పరిమితమైన యాని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. సింగరేణి సంస్థ ఆర్జి 3 ఒసిపి 2 గేట్ మిటింగ్ లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కార్మికులకు ఎన్నో రకాల హామీలను ఆశ చూపి ఎన్నికలలో గెలిచి సంవత్సరం కావస్తున్న ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేని, విమరార్శించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం లో పలుపురు చేరగా వారందరికీ యూనియన్ కండువాలు కప్పి సాధారంగా యూనియన్ లోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా రాజి రెడ్డి మాట్లాడుతూ ఇతర సంఘాలుకు సాధ్యం కాని ఎన్నో హక్కులను తాము సాదించామని తెలిపారు. మహిళలకు ఉద్యోగాలు, రూ.10లక్షల ఇంటి రుణం, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, 16 శాతం నుంచి 32 శాతంవరకు లాభాల వాటా ,క్వాటర్లకు ఏసీ సదుపాయం, 1% ఎలక్ట్రికల్ చార్జెస్ మినహాయింపు లాంటివి ఎన్నింటినో సాదించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ ఆర్ జి త్రీ ఁ ఏపీఎ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంభయ్య ,, దేవ శ్రీనివాస్, అన్ని విభాగాల కమిటీ సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# “జెడ్.సి.సితో “సైబర్ క్రైమ్స్ కి చెక్:సి.వీ.ఆనంద్

## - “జీవో 50తో సైబర్ క్రైమ్స్”కి చెక్ - “జోనల్ సైబర్ సెల్స్ తో నగర ప్రజలు హ్యాపీ






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ పోలీసులు పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న విషయం అందరికి తెలిసిందే! సాక్షాత్తు కేంద్ర హోం శాఖనే గతంలో ప్రశంసలతో ముంచెత్తారు.అలాగే మరో అద్భుతాన్ని తెలంగాణ పోలీసులు తన ఖాతాలో వేసుకున్నారు.అది ఏమిటంటే హైదరాబాద్ మహానగరంలో ఐదు జోన్లు ఉన్న విషయం అందరికి తెలిసిందే,అలాగే అరవైకి పైగా పోలీస్ స్టేషన్లు ఉన్నాయి.నిత్యం ప్రతి పోలీస్ స్టేషన్లో వివిధ రకాల కేసులు నమోదు కావడం మనందరికీ తెలిసిందే.సాధరంగా పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులు చోరీ,ట్రెస్ పాస్,బెదిరింపులు, ఆస్తి తగాదాలు రకరకాల ఇబ్బందులతో స్టేషన్ మెట్లెక్కుతారు.ఇదంతా నాణానికి ఒక వైపు,మరో వైపు ఏమిటంటే దేశంలో ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత నేరాలు అదే స్థాయిలో చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా సైబర్ క్రైమ్స్ సిటిలో ఎక్కువగా చోటు చేసుకుంటున్న సమయంలో అధికారులకు తలకు మించిన భారంగా మారాయి.స్టేషన్లో సాధారణం కేసులు, సైబర్ క్రైమ్స్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫిర్యాదు దారుడికి న్యాయం జరగకపోవడంతో నిరాశతో వెనుదిరుతున్నారు.

ఉదాహరణకు: సెల్ ఫోన్ తస్కరించడం,లోన్ యాప్ ద్వారా కొత్త సమస్యలు తలెత్తడం,అగంతుకుల ఇచ్చే మిస్ కాల్ కి జవాబు ఇవ్వడంతో ఖాతాలో ఉన్న నగదుకి రెక్కలు రావడం రకరకాల సైబర్ క్రైమ్స్ వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు.ఈ విషయాన్ని గమనించిన నగర కొత్వాల్ సి.వీ.ఆనంద్ తెలంగాణ ప్రభుత్వానికి లేఖ రాశారు.రాష్ట్ర ప్రజలు సైబర్ క్రైమ్స్ వల్ల నగదు నష్టపోతున్నారు అలాగే ఈ మహానగరంలో సగటున వందల్లో సైబర్ క్రైమ్స్ కేసులు నమోదు అవుతున్నాయి. అందుకనే,ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో ఉండాల్సినది “జోనల్ సైబర్ సెల్స్”అని గుర్తించారు సిపి.ఈ నేపథ్యంలో”జీవో 50”ద్వారా జోనల్ సైబర్ సెల్స్ అందుబాటులోకి రావడం జరిగిందన్నారు సివీ ఆనంద్. ముఖ్యంగా ఐదు జోన్లల్లో సరిపడా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.అలాగే జోనల్ స్థాయిలో కూడా సైబర్ క్రైమ్ సెల్స్ ప్రారంభించామన్నారు. ఈ మహానగరానికి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి.వాటిలో 220 మంది విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అలాగే డిసిపి, ఏసిపి,ఎస్.హెచ్.ఓ తో పాటు ఇరవై మంది కానిస్టేబుళ్లు, హోం గార్డులు ఉంటారు. సాధరణంగా స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ ఒత్తిళ్ల కారణంగా సైబర్ క్రైమ్స్ పై దర్యాప్తు చేయకుండావదిలేయడం,వారిలో సైబర్ క్రైమ్ నైపుణ్యత,సామర్థ్యం లేకపోవడం వల్ల న్యాయం జరిగకపోవడం ఓ కారణం. ప్రతి పోలీస్ స్టేషన్లో లక్ష స్థాయిలో నేరం చోటు చేసుకుంటే జోనల్ సైబర్ సెల్స్ విభాగంలో డిసిపి, ఏసిపి స్థాయిలో దర్యాప్తు మొదలౌతుంది.అలాగే సైబర్ క్రైమ్ నుంచి సహాయం తీసుకుని పరివేక్షిస్తారు అధికారులు.ఇక ముందు మహానగర ప్రాంత ప్రజల సైబర్ నేరాల నుంచి విముక్తి చేసే వేదిక “జెడ్.సి.సి ద్వారానే సాధ్యం అవుతుందని సివి ఆనంద్ హైదరాబాద్ సీపీ పేర్కొన్నారు.అలాగే జీఓ 50 ద్వారా జోనల్ సైబర్ సెల్స్ (జెడ్ సి సి) ఏర్పాటు చేసాము.హైదరాబాద్ మహానగరంలో ఒక్క సైబర్ క్రైమ్ స్టేషన్ మాత్రమే ఉంది. సైబర్ క్రైమ్ పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ క్రైమ్ పోలీసులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే.ప్రతి ఫిర్యాదుని దర్యాప్తు చేయడానికే జెడ్ సి సి సిస్టమ్ అందుబాటులోకి వచ్చేసింది. గతంలో 2015లో 351 కేసులు నమోదు అయ్యాయి. అలాగే క్రితం ఏడాది 3111 కేసులు నమోదు గాక. వివిధ రకాల 35 కేసులు నమోదు అవుతున్నాయి. వాటిన్నింటిని గుర్తించాం.ఇవి కాక సోషల్ మీడియా కేసులు కూడా ఎక్కువయ్యాయి.కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఏడు జోన్స్ లాల్లో జెడ్ సి సి తెరపైకి ని తీసుకురావడం జరిగింది. అసలు జోనల్ సైబర్ సెల్స్ పని తీరు,పని భారాన్ని బట్టి సైబర్ క్రైమ్ స్టేషన్స్ త్వరలో ఏర్పాటు అవుతున్నట్లు సీపీ ఆనంద్ వెల్లడించారు.అలాగే ప్రతి స్టేషన్ లో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటు చేయడం వీలుకాదు కాబట్టి డిసిపి కార్యాలయాల్లో జోనల్ డిసిపి పర్యవేక్షణలో వీళ్ళు విధులు నిర్వహిస్తారు.అదిగాక ప్రతి జోన్లు ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేస్తున్నాం. జోనల్ సైబర్ సెల్స్ కోసం ఒక్క ఎస్సై, ఐదుగురు కానిస్టేబుల్స్, ఇద్దరు హోం గర్డ్స్ ఉంటారు. అలాగే జోనల్ సైబర్ సెల్స్ లోనే వృత్తిరీత్య అంత టెక్నికల్ పరిజ్ఞానం(ఆధునిక పరిజ్ఞానం శిక్షణ)పొందిన తర్వాతే సిబ్బందిని కేటాయించాడం జరుగుతుంది.జెడ్.సీ.సీలో 25 వేల నుంచి లక్ష వరకు దర్యాప్తు చేయనున్నారు.

ఒకవేళ సగటున 25 వేల కంటే తక్కువ ఉంటే లీగల్ ప్రాసెస్ ప్రకారం వెళ్తారు. ఇక ముందు రాష్ట్ర ప్రజలు సైబర్ క్రైమ్స్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి లేదని, ప్రతి కేసు చిక్కు ముడి ఇప్పేస్తారు జోనల్ సైబర్ సెల్స్ ప్రతినిధులు అని హైదరాబాద్ సిటీ కమీషనర్ సీ.వీ.ఆనంద్ తెలిపారు.

# మహారాణా ప్రతాప్ జయంతి

**హైదరాబాద్:** మహారాణా ప్రతాప్ జయంతిని పురస్కరించుకొని ఆసిఫ్ నగర్ డివిజన్ లో బిజెపి సెంట్రల్ జిల్లా స్పోక్స్ పర్సన్ రవికుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక యువత ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని రక్త దానం చేశారు. ప్రమాద సమయాలలో ఎంతోమంది రక్తమంధక మృతి చెందుతున్నారని అలాంటి వారికోసం ఈ రక్తదానం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకుడు రవి తెలిపారు.

### జవహర్ నగర్ కాలనీలో

# పర్యటించిన ఎమ్మెల్యే గండ్ర

- కాలనీలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహణ..
- జవహర్ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే.
- మంచినీటి సరఫరా మోటారును స్విచ్ఛాన్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే..



**జయశంకర్ భూపాలపల్లి** భూపాలపల్లి పట్టణంలోని 8, 27 వార్డులైన జవహర్ నగర్ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో గురువారం ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు కాలనీ వాసులు, నాయకులు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేసి, అక్కడున్న నాయకులు, ప్రజలతో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యాత్రనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. కాలనీలో యాత్ర మధ్యలో పలువురు కాలనీవాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని అక్కడున్న మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.జవహర్ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే..జవహర్ నగర్ కాలనీలో పాదయాత్ర మధ్యలో కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై నుండి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంతో పాటు పేదలకు సన్న బియ్యం అందించాలనే కృతనిశ్చయంతో ప్రజా ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోని ఆదర్శ పథకం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆలోచన విధానంలో మార్పు వచ్చినప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని అన్నారు.పోచమ్మ ఆలయంలో మంచి నీటి బోరు మోటారును స్విచ్ఛాన్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే జవహర్ నగర్ కాలనీలో పాదయాత్రలో భాగంగా కాలనీలోని పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మున్సిపల్ నిధులు రూ.2 లక్షల వ్యయంతో వేసిన మంచి నీటి బోరు మోటారును స్విచ్ఛాన్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు మంచి నీటి ఇబ్బంది లేకుండా చూడటమే తన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో అలరించిన చిన్నారులు





**బడంగ్ పేట్(ప్రశ్న న్యూస్)** రవీంద్ర భారతిలో నిర్వహించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శన కార్యక్రమంలో శ్రీసాయిబాలాజీ హోమ్స్ చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం ప్రేక్షకులను కట్టిపడేసింది. బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీసాయి బాలాజీ హోమ్స్ పేస్ 2, రోడ్ నంబర్ 9 చెందిన ప్రముఖ వేద పండితులు శ్రీరామ్ శర్మ మనుమరాలు శర్మద, రోడ్ నంబర్.1 తేజస్వినీ, రోడ్ నంబర్ 2 అన్విక ఈ శాస్త్రీయ నృత్య ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్ని పలువురి ప్రశంసంలను అందుకున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న నటి శ్రీయ

**తిరుమల** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ కథానాయకి శ్రీయ శరణ్ దర్శించుకున్నారు. గురువారం ఉదయం శ్రీవారిని సుప్ర భాత సేవలో దర్శించుకొని ముక్కు లు చెల్లించుకున్నారు. దర్శనానం తరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అందించారు ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్క రించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఇసుక లారీలను

# నియంత్రించడంలో అధికారులు విఫలం.



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో నిన్న రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇసుక లారీ ప్రమాదానికి గురైంది ఈరోజు సిపిఎం ప్రజా సంఘాల నాయకులు ప్రమాద సంఘటన స్థలం వద్ద గ్రామస్తులతో కలిసి నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ అడవి సోమనపల్లి క్వారీకి వెళ్లే ఇసుక లారీ దారితప్పి ఖమ్మం పల్లి ఇసుక క్వారీకి వెళ్లడం జరిగిందని అక్కడ ఇసుక లోడ్ చేయకపోవడంతో తిరుగు ప్రయాణంలో డ్రైవర్ మద్యం మత్తులో ఉండి అధిక స్పీడుతో వెళ్లడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని అన్నారు ప్రమాదం రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో జరిగిందని ఆ సమయంలో జన సంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని లేకపోతే పెద్ద మొత్తంలో ప్రాణ నష్టం జరిగేదని అన్నారు రాత్రి సమయంలో ఇసుక లారీలు నడపరాదని నిబంధనలు ఉన్నప్పటికీ మంథని నియోజకవర్గంలో రాత్రి సమయంలో విచ్చలవిడిగా ఇసుక రవాణా జరుగుతుందని అన్నారు డ్రైవర్లు మద్యం సేవించి అధిక లోడుతో అధిక వేగంతో నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఇసుక లారీలను నియంత్రించడంలో సంబంధిత అధికారులు విఫలం చెందారని మంథని నియోజకవర్గం లో విచ్చలవిడిగా ఇసుక మాఫియా కొనసాగుతుందని అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ తో పాటు గ్రామస్తులు అడ్డూరి రాజయ్య, అడ్డూరి సంపత్, ముత్యాల దుర్గయ్య, రాజేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

### అమీర్పేటలో దూసుకొచ్చిన బస్సు..

# హోంగార్డుకు గాయాలు

**హైదరాబాద్** ట్రావెల్స్ బస్సు దూసుకురావడంతో హోంగార్డుకు గాయాలైన ఘటన అమీర్పేటలో గురువారం జరిగింది. స్థానికుల వివరాలు.. పిల్లర్ నంబర్ 1078 ఎదురుగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సు విధుల్లో ఉన్న ట్రాఫిక్ హోంగార్డ్ బైక్ను ఢీ కొట్టింది. బస్సు కింద బైక్ ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో హోంగార్డుకు గాయాలవగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం

# కేంద్రం కట్టుబడి ఉంది

**కరీంనగర్** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతుల సంక్షేమం , అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తుందని , ఆ దిశలోనే 2014 నుండి పంటల మద్దతు ధరను గణనీయంగా పెంచుకుంటూ వస్తుందని, ప్రస్తుత ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంచుతూ కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకోవడం , రైతుల పెట్టుబడిపై 50శాతం లాభం ఉండేలా ధరలు పెంచడం రైతులకు గుడ్ న్యూస్ లాంటిదని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంపు కోసం రూ.2.70 లక్షల కోట్లు కేటాయించిందని , క్వింటా వరి మద్దతు ధర రూ.69కి పెంచిరూ.2,369గా నిర్ణయించిందని తెలిపారు. 2025-26 ఖరీఫ్ సీజన్ కోసం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచుతూ (ఎమ్ ఎస్ పి) కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకొని ఆమోదం తెలియజేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వరి సాధారణ, గ్రేడ్ ఏకి క్వింటా రూ.69 పెంపుతో పాటు జొన్నలు క్వింటా రూ. 328 ,సజ్జలు క్వింటా రూ.150,రాగులు క్వింటా రూ.596 మొక్కజొన్న క్వింటా రూ.175 ,కందిపప్పు క్వింటా రూ.450 పెసర్లు క్వింటా రూ.86 ,మినుములు క్వింటా రూ.400 ,వేరుసెనగ క్వింటా రూ.480 పొద్దుతిరుగు క్వింటా రూ.441 ,సోయాబీన్ క్వింటా రూ.436 ,కుసుములు క్వింటా రూ.579 ,ఒలిసెలు క్వింటా రూ.820 ,పత్తి క్వింటా రూ.589 లతో మద్దతు ధర పెరుగుదల జరిగిందన్నారు. సగటు ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రెట్లు మద్దతు ధర పెంపు జరిగిందని పేర్కొన్నారు.

### రంగాపురం గ్రామంలో

# నేటికీ అంటరానితనం

## - గ్రామంలోఎస్సీలకు ప్లాట్లు అమ్మకపోవడమే ఇందుకు నిదర్శనం

**బేతంచర్ల :** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోనేటికీ అంటరానితనం ఉందని సిపిఐ మండల కార్యదర్శి ఎన్నా భార్గవ్ బుధవారం ఓ ప్రకటన లో తెలిపారు.ఆయన మాట్లాడుతూ..స్థానిక గ్రామంలో అంటరానితనం,కుల వివక్షత పోలేదు రూపం మాత్రమే మార్చింది అనేదానికి నిలువెత్తు సాక్ష్యం ఎస్సి లకు ఫ్లాట్లు అమ్మకపోవడమే అని అయన అన్నారు.ఎస్సి,ఎస్టీ బడుగు బలహీన వర్గాల పై కుల వివక్షత చూపిస్తున్న వారిపై ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి,వారిని కట్టినంగా శిక్షించాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రంగాపురం గ్రామంలోకుల వివక్షత బైట పడింది,గ్రామంలో ఉన్న కొందరు అగ్రకులస్థులు ఫ్లాట్ లు వేశారని,ఆఫ్లాట్లు కొనడానికి అదే గ్రామనీకి చెందిన ఎస్సిలు పోతే,ఎస్సి లకు మేము ఫ్లాట్లు అమ్మము అని వారు.

చెప్పి వెన్నకు పంపారని బాధితులు తెలిపారు.ఈ విషయం సిపిఐ తీవ్ర స్థాయితో స్పందించింది,స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా గ్రామలో కుల వివక్షత,అంటరానితనం ఉండటం చాలా బాధ కారణం అన్ని,కుల వివక్షత వాళ్ళ ఎస్సి లకు ఫ్లాట్ లు అమ్మకుండా అవమానపరిచిన వారిపై,ఎస్సి,ఎస్టీ కేసు నమోదు చేసి ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా చట్టపరమైన చర్య లు తీసుకోవవాలని, వారు డిమాండ్ చేశారు.

### బ్రహ్మంగారిమఠం మండలం నుండి

# భారీగా తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

## - ప్రతి గ్రామము నుండి మహానాడుకు వెళ్ళిన ప్రజలు ,కార్యకర్తలు



**బ్రహ్మంగారిమఠం** మహానాడులో భాగంగా కడపలో మూడో రోజు జరుగుతున్న భారీ బహిరంగ సభకు బ్రహ్మంగారి మఠం మండలం లోని అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు ఈ మహానాడు కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఇచ్చిన పిలుపునందుకొని బ్రహ్మంగారిమఠం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు ముడుమాల పోల్ రెడ్డి ఎస్ ఆర్ శ్రీనివాసులురెడ్డి మల్లికార్జునరెడ్డి సాంబశివారెడ్డి పూజా శివ యాదవ్ సుధాకర్ యాదవ్ తదితర నాయకుల ఆధ్వర్యంలో గ్రామ గ్రామము నుండి తెదేపా నేతలు బహిరంగ సభకు తరలి వెళ్లారు ఉదయం 8 గంటలకే మండలంలోని అన్ని గ్రామాలకు తెదేపా నేతలు బస్సులను పంపగా బస్సులలో బయలుదేరి తరలి వెళ్లారు వారితోపాటు పచ్చ జెండాలు బ్యానర్లు పెద్ద ఎత్తున ప్రదర్శన చేసుకుంటూ తరలి వెళ్లారు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరికి వారు తమ అధినేత పుట్టా సుధాకర్ యాదవ్ ఇచ్చిన పిలుపునకు స్పందించి వేలాదిమంది కార్యకర్తలను తరలించడంలో సఫలీకృతులయ్యారని చెప్పొచ్చు మండలంలో కందిమల్లాయపల్లె కొత్తూరు నరసన్న పల్లె సోమిరెడ్డి పల్లె గంగిరెడ్డిపల్లి మల్లేపల్లి చెంచయ్య గారి పల్లె ముడమల పంచాయతీ పలువురాలపల్లె పంచాయతీ ఇలా మండలంలోని 11 పంచాయతీలలోని అఅన్ని గ్రామాల నుంచి తెదేపా అభిమానులు కార్యకర్తలు ప్రజలు నందమూరి అభిమానులు కడపకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు

## సీఎంఆర్ఎఫ్ పథకం. పేదల పాలిట వరం,
# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరం అని నియోజకవర్గంలో పెద్దల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన బి. వినోదకు లక్ష రూపాయల ఎల్ఓసిని ఎమ్మెల్యే సహకారంతో మంజూరు చేయించి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా శాయశక్తులా ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, పోతాంశే ట్పల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు యాదాగౌడ్, సిద్ధిరాములు, యాదయ్య, గౌరిశంకర్, పైతర మాజీ సర్పంచ్ ఎల్లేశం సంతోష్, బాలరాజ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం పై నుండి పడి కార్మికుడు మృతి

**- రెండు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులు**

**- టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికుల మృతి**

**శేర్లింగంపల్లి(ప్రశ్న న్యూస్)** నిర్మాణంలో ఉన్న ఓ భవనం పైనుంచి ప్రమాదం శాతు కిందపడి భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శేరిలింగంపల్లి మండల పరిధిలోని మదినగూడ లో నిర్మాణంలో ఉన్న ప్లాట్ నెంబర్ 9 సర్వేనెంబర్ 229/1 భవనంలో కార్మికుడిగా పనిచేస్తున్న చతిస్ గడ్ కు చెందిన బిక్ న్(21) ప్రమాదవశాత్తు భవనం పై నుండి మూడవ అంతస్తు నుంచి కింద పడిపోయాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బికెన్ తీవ్ర రక్తస్రావంతో అక్కడే అక్కడే మృతి చెందాడు. జరిగిన సంఘటన తెలుసుకున్న మియాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. అనంతరం భవన యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మియాపూర్ పోలీసులు తెలిపారు.



భవనం యజమాని సరైన చర్యలు తీసుకోనందునే ఈ ప్రమాదం జరిగిందని చందానగర్ సర్కిల్ పరిధిలోని మదినగూడ ముంబై జాతీయ రహదారికి అనుకొని ఉన్న ఈ భవనం యాజమాన్యం సరియైన రక్షణ చర్యలు తీసుకోకపోవడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని కార్మిక సంఘం ప్రతినిధులు, ప్రజాసంఘ నాయకులు ఆరోపిస్తున్నారు.

భవన యజమాన్యం మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి సరైన న్యాయం చేయాలంటూ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

**ఈ భవనం పై చర్యలు తీసుకుంటాం..**

**చందానగర్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి, చందానగర్21 పట్టణ ప్రణాళిక ఏసిపి నాగిరెడ్డి**




మదినగూడ అక్రమంగా కొనసాగుతున్న నిర్మాణం పై చర్యలు తీసుకుంటామని ఇప్పటికే సదురు నిర్మాణంపై. ప్లాట్ నెంబర్ 9 సర్వేనెంబర్ 229/1 మదినగూడ విలేజ్ శేరిలింగంపల్లి మండల్ , చందానగర్ సర్కిల్ స్పీకింగ్ ఆర్డర్స్ ఉన్నాయని మరోసారి పరిశీలించి అనుమతులు రద్దుచేసి భవనాన్ని సీజ్ చేస్తామని చందానగర్ డిసి మోహన్ రెడ్డి, ఏసిపి నాగిరెడ్డి తెలిపారు.

## రోడ్డు భద్రతను మెరుగుపరచడం ద్వారా
# ప్రజల ప్రాణాలను కాపాడవచ్చు

**రోడ్డు భద్రతా నియమాలను కఠినంగా అమలు**

**కలెక్టర్ రాహుల్ రాజ్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రహదారి భద్రతపై జిల్లా స్థాయి నెలవారి సమీక్ష. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా రహదారి భద్రత ప్రమాదాలు జరుగు బ్లాక్ స్పాట్స్ నేషనల్ హైవే ద్వారా చేపట్టే ప్రణాళికలను చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రమాదాలు నివారణ ప్రజలను రక్షించడంలో భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.రహదారి ప్రమాదాలను తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై పక్కా ప్రణాళికతో క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు కఠినంగా అమలు చేస్తున్నామని, తనిఖీలు నిర్వహిస్తూ వాహన చోదకులు నిబంధనలు పాటించాలని ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో
# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చురుకైన పాత్ర



**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి పథకం అమలు, వానాకాలం పంటల సన్నద్ధత వంటి నాలుగు ముఖ్యాంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు హర్కల వేణుగోపాల్, స్థానిక ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, జిల్లాల కలెక్టర్లు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ సమీక్షా సమావేశంలో చురుకుగా పాల్గొన్నారు. వరి ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా చర్చించి, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సమగ్రంగా సమీక్షించబడింది. భూ భారతి పథకం అమలులో ప్రస్తుత పురోగతిని అధికారులు వివరించగా, కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆది శ్రీనివాస్ సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, సాగునీటి ప్రాజెక్టుల
# పురోగతి పై చొప్పదండి ఎమ్మెల్యే స్పష్టత

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సత్యం కీలక వ్యాఖ్యలు**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశాన్ని గురువారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించగా చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను అర్హులైన వారికి పారదర్శకంగా మంజూరు చేస్తున్నామని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. నారాయణపురం రిజర్వాయర్ పనులు 90 శాతం పూర్తయ్యాయని తెలిపారు. భూ సేకరణ కోసం ఇప్పటికే రూ.23 కోట్లు కేటాయించామని, మిగతా పనుల కోసం మరో రూ.20 కోట్లు నిధులు విడుదల చేస్తే ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. అలాగే, కొండగట్టు ఎత్తిపోతల పథకానికి మరో రూ.22 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ పథకం పూర్తయితే కొండగట్టు తో పాటు ఇతర ఐదు గ్రామాలకు సాగునీటి కొరత నివృత్తి అవుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు,పేదలు, అన్ని వర్గాల ప్రజలు సుఖంగా జీవిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. కొండగట్టు ఎత్తిపోతల పథకం పనులపై జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సత్యం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు పమేలా సత్పతి (కరీంనగర్), సందీప్ కుమార్ ఝూ(రాజన్న సిరిసిల్ల), సత్య ప్రసాద్(జగిత్యాల) పెద్దపల్లి అదనపు కలెక్టర్ జే. అరుణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన మహోత్సవానికి
# ఆహ్వానించిన పిల్లుట్ల గౌడ సంఘం



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** మెదక్ జిల్లా శివంపేట్ మండల్ పిల్లుట్ల గ్రామానికి చెందిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ నిర్మాణ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా బీసీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ఆధ్వర్యంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది. అలాగే కాసాల యాదన్న %ూూ×% పోలీస్ అన్నగారిని మరియు కొల్చారం మండల్ మాజీ వైస్ ఎంపీపీ సావిత్రి రెడ్డి ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం .బుర్ర పోచ గౌడ్ . బొందిలా శ్రీనివాస్ గౌడ్ . బుర్ర మహేష్ గౌడ్ . బుర్ర తిరుపతి గౌడ్ . బుర్ర రమేష్ గౌడ్ బుర్ర ఆంజనేయులు గౌడ్ . బుర్ర సత్యం గౌడ్. కర్రె రమేష్ గౌడ్. బాసంపల్లి శ్రీధర్ గౌడ్, నరేష్ గౌడ్ . బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

## బాపురాజు ప్యానెల్ అభ్యర్థులకు
# విశేష స్పందన: రాజేందర్ రెడ్డి



బోడుప్పల్(ప్రశ్న న్యూస్) మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చంగిచెర్ల చిన్నక్రాంతి కాలనీలో నిర్వహిస్తున్న కాలనీ ఎన్నికలకి ఎన్నికల నోటిఫికేషన్ రాగానే అభ్యర్థులను ప్రకటించి బాపురాజు ప్యానెల్ ప్రచారంలో దూసుకుపోతోంది అని ప్రధాన కార్యదర్శి అభ్యర్థి రాజేందర్ రెడ్డి అన్నారు.ఇన్నాళ్లూ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి మేము ఉన్నాము అంటూ అభ్యర్థులు తాము చేసే అభివృద్ధి గురించి కాలని వాసుల ముందు పెట్టి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రతి వీధిలోనూ అభివృద్ధి చేయవలసిన పనులను అడిగి మరి తెలుసుకుంటున్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసుల నుండి విశేష స్పందన వస్తున్నది.ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది.ఎన్నికల ప్రచారంలో బాపురాజు ప్యానెల్ అభ్యర్థుల దూకుడు కొనసాగుతున్నది.ఈ సందర్భంగా అభ్యర్థులు మేడ బాపురాజు, రాజేందర్ రెడ్డి, శివకుమార్ మాట్లాడుతూ..మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగేందుకు మీ బిడ్డలుగా మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో కాలనీ వాసులు తమపై చూపుతున్న ఆదరాభిమానులు, ప్రేమను ఎన్నటికీ మరువలేమని అభ్యర్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో నిలుగొండ వెంకటేష్ గౌడ్,గొరిగే నరసింహ కురుమ, నల్లగంటి నరేశ్, పోలిశెట్టి సతీష్,శ్రీనివాస్, పోలు విక్రమ్ గౌడ్,రామరాజు, మస్తాన్ భాస్కర్, ఉమేష్,సంపత్,ఆర్ల ప్రవీణ్, నవీన్ రెడ్డి,సంజీవ్,ప్రశాంత్,రాజు గౌడ్,శ్రీనివాస్ చారి, సందేల సతీష్, శ్రీధర్ ,శేఖర్ రెడ్డి, సుల్వ రవీందర్,ప్రవీణ్,శ్రీకాంత్, పుప్పాల సతీష్, చిందాల మల్లేష్, జగదీష్, మహేష్ గౌడ్, పాలడుగు రమేష్, అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి ది చౌకబారు వేషాలు

## - ఎమ్మెల్యే శ్రీగణేష్



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** దేశానికి యుద్ధం వస్తే అందరూ కలిసి భరతమాత ముద్దుబిడ్డలుగా శత్రువులను మట్టి కరిపించడం మన నైజం.అంతేగానీ కేంద్రంలో ఉన్న భాజపా మొన్న జరిగిన "ఆపరేషన్ సింధుర్"ని కూడా రాజకీయంగా వాడుకోవడం నిజంగా సిగ్గు పడేలా వ్యవహరిస్తున్నారు నేతలు.ఆపరేషన్ సింధూర్ ని బిజెపి పార్టీ రాజకీయాలకు వాడుకుంటున్న తీరును ఎండగడుతూ,భారత సైన్యానికి దేశం మొత్తం అండగా నిలవాల్సిన అవసరాన్ని చాటి చెప్పాలనే ఉద్దేశంతో నిన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జైహింద్ యాత్ర,సభను కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న విఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజ్ నుండి కేజిఆర్ కన్వెన్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు కాంగ్రెస్ శ్రేణులు.అనంతరం సభను ఏర్పాటు చేసిన పార్టీ నాయకులు.ఈ సభలో పాల్గొనడానికి కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే శ్రీ గణేష్ తరలి వెళ్లారు. జైహింద్ యాత్రకు బయలుదేరుతూ, ఎమ్మెల్యే మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంతో పహల్గంలో భారత పౌరులపై ముష్కరులు చేసిన దమనకాండకు వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ ని చేపట్టి పాకిస్తాన్ కు సరైన సమాధానం చెప్పింది.ఈ విజయాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వార్థ రాజకీయాలకు వాడుకుంటున్నారని, భారత సైనికులకు దేశం యావత్తూ రాజకీయాలకు అతీతంగా అండగా నిలవాల్సిన తరుణంలో బిజెపి పార్టీ కుటిల రాజకీయాలను చేస్తున్నదని, ఇది మంచి సాంప్రదాయం కాదని,

పహల్గాం దాడి జరగగానే కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వానికి పాకిస్తాన్ పై తీసుకునే ఎటువంటి చర్యల కైనా తన పూర్తి మద్దతును అందజేస్తుందని చెప్పిందని, కానీ రాజకీయాలకు వాడుకుంటుంటే చూస్తూ ఊరుకోదని,సైనికులు వారి ప్రాణాలను పణంగా పెట్టి బోర్డర్ లో కాపలా కాస్తున్నారు కాబట్టే మనందరం ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నామని కావున వారికి మనం అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని,అందుకే ఏఐసిసి ఆదేశాల మేరకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ జైహింద్ యాత్రను నిర్వహిస్తున్నారని, ఈ ర్యాలీలో పాల్గొనడానికి విచ్చేస్తున్న ఏఐసీసీ తెలంగాణ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కి,ఏఐసీసీ ఎక్స్ సర్వీస్ మెన్ చైర్మన్ రోహిత్ చౌదరికి రాష్ట్ర మంత్రులకు,ఘన స్వాగతం పలికి జై హింద్ ర్యాలీ,సభలో పాల్గొనడానికి కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నామని ఆయన తెలిపారు.

## రాజన్న సేవలో తెలంగాణ రాష్ట్ర
# ఎన్నికల మాజీ కమీషనర్ పార్థసారథి



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనార్థం గురువారం ఆలయానికి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల మాజీ కమీషనర్ (విశ్రాంత) సి. పార్థసారథి విచ్చేసిన నేపథ్యంలో ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణ మండపములో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా రాజన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వినోద్ శేషవస్త్రం కప్పి,స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు. వీరి వెంట వేములవాడ తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు,ప్రోటోకాల్ ఏఈఓ జి.అశోక్ కుమార్,ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య,ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్,ఆలయ సిబ్బంది ఉన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాలేశ్వరం డైరెక్టర్ కాటం సత్యం
## ఘనంగా సన్మానించిన లైన్స్ క్లబ్ సెంటనారి కాలనీ




**మంథని( ప్రశ్న న్యూస్)** రామగిరి మండలం లైన్స్ క్లబ్ సెంటనారి కాలనీ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్బు సభ్యులు అందరూ కలిసి కాలేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం గారిని ఘనంగా సన్మానించడం జరిగింది 12 రోజులు సరస్వతి పుష్కరాలు జరుగుతే అక్కడే ఉండి రామగిరి మండలం కు సంబంధించిన ప్రజలకు పార్టీలకతీతంగా వారికి సహాయ సహకారాలు అందించిన ఘనత కాటం సత్యమేవని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి అన్నారు పార్టీలకతీతంగా లైన్స్ క్లబ్ సభ్యులందరం కలిసి కాటం సత్య%శీ% సన్మానించడం శుభ పరిణామం ప్రజల మననలు పొందడం ప్రజానాయకుడు అలవాటు చేసుకోవాలి ఏ పదవి వచ్చినా కూడా కాటం సత్యం లాగా ప్రజల్లో ఉండాలని అందరూ కొనియాడారు అధ్యక్షులు మొలమూరు శ్రీనివాస్ డైరెక్టర్స్ బెల్లం శ్రీనివాస్ కళాధర్ రెడ్డి సురేష్ బాబు చారి నజీమ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# వరుస ప్లాపులు..

## – రెమ్యునరేషన్ తగ్గించుకున్న శ్రీలీల!

దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో మేక రోషన్ హీరోగా తెరకెక్కిన 'పెళ్లి సందD' సినిమాతో హీరోయిన్‌గా తెలుగులో ఎంట్రీ ఇచ్చింది శ్రీలీల. అమెరికాలో పుట్టిన శ్రీలీల డాక్టర్ చదువుతుండగానే సినిమాల్లోకి వచ్చేసింది. తొలి సినిమాతోనే తెలుగు కుర్రకారు మనసులు దోచుకున్న ఈ చిన్నది ఆరు నెలలు తిరగకముందు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయింది. ధమాకా, గుంటూరు కారం, స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్‌హుడ్ చిత్రాల్లో నటించింది. కెరీర్ తొలినాళ్లలో రెండు మూడు హిట్లు కొట్టిన ఈ బ్యూటీ ఆ తర్వాత వరుస ప్లాపులతో వెనకబడిపోయింది.ప్రస్తుతం పవన్ కళ్యాణ్ సరసన 'ఉస్తాద్ భగత్‌సింగ్'లో నటిస్తోన్న శ్రీలీల తెలుగులో మంచి హిట్ కోసం ఎదురుచూస్తోంది. అలాగే మాస్ మహరాజ్ రవితేజతో 'మాస్ జాతర', అఖిల్ అక్కినేనితో 'లెనిన్'లో నటిస్తోంది. మరోవైపు తమిళంలో శివ కార్తికేయన్ సరసన 'పరాశక్తి'లోనటిస్తోంది. బాలీవుడ్‌లోనూ అవకాశాలు దక్కించుకుంటూ టాప్ హీరోయిన్‌గా ఎదిగేందుకు చాలా కష్టపడుతోంది.

### విడుదల తేదీ ప్రకటించిన

# రవితేజ 'మాస్ జాతర'

మాస్ మహారాజా రవితేజ ఇటీవల కాలంలో సరైన విజయం కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. 'ధమాకా' తర్వాత ఆయనకు పెద్ద హిట్ దక్కలేదు. గతేడాది విడుదలైన ఈగల్, మిస్టర్ బచ్చన్ చిత్రాలు ఆశించిన విజయాన్ని సాధించలేకపోయాయి. ఈ నేపథ్యంలో, రవితేజ ఎలాగైనా హిట్ కొట్టాలనే కసితో ఉన్నారు. ఈ క్రమంలోనే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. రవితేజ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. వీరిద్దరూ గతంలో 'ధమాకా'తో ప్రేక్షకులను విశేషంగా అలరించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మనదే ఇదంతా' అనే ట్యాగ్ లైన్‌తో వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ తాజాగా ప్రకటించారు. ఈ సినిమాను వినాయక చవితి కానుకగా.. ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.




# ఓటీటీలోకి హారర్ థ్రిల్లర్ 'డీమన్'.. నేటి నుంచి ఆహాలో స్ట్రీమింగ్

తమిళంలో థ్రిల్స్, హారర్ అంశాలతో వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న 'డీమన్' చిత్రం తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. రమేశ్ పళనీవేల్ దర్శకత్వంలో, నిర్మాత ఆర్. సోమసుందరం నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం, నేటి నుంచి భవాని మీడియా ద్వారా ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఆహాలో ప్రసారం కానుంది.సచిన్ మణి మరియు అబర్నతి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో, సురుతి పేరియసామి, కుంకి అశ్విన్, రవీనా కీలక పాత్రల్లో అదరగొట్టారు. ఈ సినిమా హారర్, సస్పెన్స్, మరియు ఊహించని ట్విస్టులతో కూడిన కథనంతో ప్రేక్షకులను ఉర్రూతలూగించబోతున్నది. ప్రతి మలుపు ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా తీర్చిదిద్దినట్లు చిత్ర బృందం పేర్కొంది. "డీమన్" చిత్రానికి రోనీ రాఫెల్ అందించిన సంగీతం, ఆర్.ఎస్. ఆనందకుమార్ చేసిన ఛాయాగ్రహణం, మరియు రవికుమార్ ఎం. చేసిన ఎడిటింగ్ సినిమాను మరింత అద్భుతంగా తీర్చిదిద్దాయి. ఈ వీకెండ్‌లో బ్లాక్ బస్టర్ హారర్ థ్రిల్లర్ "డీమన్"ను ఆహా ఓటీటీలో చూసి ఆస్వాదించాలని చిత్ర యూనిట్ ప్రేక్షకులను కోరింది.




### రెండోసారి తల్లి కాబోతున్న

# ఇలియానా



ప్రముఖ నటి ఇలియానా డి క్రూజ్ రెండోసారి తల్లి కాబోతుంది. ఇటీవల ఆమె తన బేబీ బంప్‌ను చూపిస్తూ అభిమానులతో ఈ శుభవార్తను పంచుకున్నారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఒక బ్లాక్ అండ్ వైట్ ఫోటోను షేర్ చేశారు. ఈ ఫోటోలో ఇలియానా తన గర్భిణి స్నేహితురాలితో కలిసి నవ్వుతూ, తమ బేబీ బంప్‌లను చూపిస్తూ కనిపించారు. ఈ ఫోటోకు ఆమె "బంప్ బడ్డీస్" అని క్యాప్షన్ ఇచ్చారు.ఇలియానా తన రెండవ గర్భం గురించి గత జనవరిలోనే పరోక్షంగా హింట్ ఇచ్చింది. ఆ తర్వాత ఫిబ్రవరిలో అర్ధరాత్రి తనకు కలిగిన కొన్ని కోరికలను చూపిస్తూ "మీరు గర్భవతి అని చెప్పకుండానే చెప్పండి" అని క్యాప్షన్ పెట్టి, తన రెండవ గర్భాన్ని ధృవీకరించారు. అప్పటి నుండి అభిమానులు ఆమె నుండి అధికారిక ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు. ఇలియానా 2023లో మైఖేల్ డోలన్‌ను వివాహం చేసుకుంది. అదే సంవత్సరం ఏప్రిల్‌లో తన మొదటి గర్భాన్ని ప్రకటించింది. ఆ తర్వాత ఆగస్టులో ఆమె తన కుమారుడు కోవా ఫోనిక్స్ డోలన్‌కు జన్మనిచ్చారు. ప్రస్తుతం, ఇలియానా తన రెండవ బిడ్డ రాక కోసం ఆనందంగా ఎదురుచూస్తుంది. ఈ వార్తతో ఆమె అభిమానులు, సినీ వర్గాల నుండి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

# ఇన్‌స్టా లైక్‌పై స్పందించిన తమన్నా

ప్రస్తుతం సినీ పరిశ్రమలో దీపికా పదుకొణె, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మధ్య 'స్పిరిట్' సినిమాకు సంబంధించి జరుగుతున్న వివాదం తీవ్ర చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నటి తమన్నా భాటియా ఇన్‌స్టాగ్రామ్‌లో దీపికకు మద్దతుగా ఉన్న ఒక రీల్‌ను అనుకోకుండా లైక్ చేయడంపై వివరణ ఇచ్చింది. ఇది ఇన్‌స్టాగ్రామ్ లోపం వల్ల జరిగిందే తప్ప, తాను ఉద్దేశపూర్వకంగా లైక్ చేయలేదని ఆమె స్పష్టం చేశారు. ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కనున్న 'స్పిరిట్' చిత్రం నుంచి దీపికా పదుకొణె తప్పుకున్నారని గత కొన్ని రోజులుగా వార్తలు ప్రచారంలో ఉన్నాయి. దీనికి కారణం దీపిక పెట్టిన కొన్ని కఠినమైన షరతులేనని చెబుతున్నారు. రోజుకు ఆరు గంటలకు మించి షూటింగ్ చేయకపోవడం, అదనపు రోజులకు అదనపు పారితోషికం డిమాండ్ చేయడం వంటి షరతులు విధించారని సమాచారం. ఈ వివాదంపై సందీప్ రెడ్డి వంగా పరోక్షంగా దీపికను ఉద్దేశించి కొన్ని వ్యాఖ్యలు చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి.ఈ నేపథ్యంలో, మహిళలు వృత్తి జీవితంలో ఎదుర్కొనే లింగ వివక్ష, వేతన వ్యత్యాసాలు, అధిక పనిగంటల ఒత్తిడి వంటి అంశాలపై గతంలో దీపికా పదుకొణె తన ఆర్థిక స్వాతంత్ర్యం గురించి మాట్లాడిన ఒక పాత వీడియో క్లిప్‌తో కూడిన రీల్ ఒకటి ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయింది.

ఈ రీల్‌కు తమన్నా భాటియా లైక్ చేయడం గమనార్హం. దీనితో తమన్నా దీపికకు మద్దతు ఇస్తున్నారని, ఈ వివాదంలో దీపిక వైపు నిలిచారని నెటిజన్లు, సినీ వర్గాలు భావించాయి.అయితే, ఈ లైక్ వెనుక ఉన్న అసలు కారణాన్ని తమన్నా భాటియా వెల్లడించారు. తాను ఉద్దేశపూర్వకంగా ఆ రీల్‌ను లైక్ చేయలేదని, అది అనుకోకుండా జరిగిందే అని స్పష్టం చేశారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక స్మైలింగ్ సెల్ఫీని షేర్ చేస్తూ, "ఇన్‌స్టాగ్రామ్ దానంతటదే పేజీలను ఎలా లైక్ చేస్తుందో అర్థం చేసుకోగలదా? ఎందుకంటే కొందరు వ్యక్తులు ఈ విషయాన్ని వార్తలుగా మార్చి నాకు నిజంగా పని ఉంది" అని రాసుకొచ్చారు. ఇన్‌స్టాగ్రామ్ అల్గారిథమ్ లోపం వల్లే ఇది జరిగిందని ఆమె పరోక్షంగా చెప్పకనే చెప్పారు.ఈ ఘటనతో తాను ఈ వివాదంలో ఎవరికీ మద్దతు ఇవ్వడం లేదని, కావాలనే ఆ రీల్‌ను లైక్ చేయలేదని తమన్నా తేల్చి చెప్పారు. ఈ ఘటనపై అనవసరమైన ఊహాగానాలు చేయవద్దని ఆమె కోరారు. గతంలో ఇలాంటి సంఘటనలు విరాట్ కోహ్లీ విషయంలోనూ జరిగాయని, అల్గారిథమ్ లోపాల వల్ల అనుకోకుండా లైక్‌లు పడతాయని గుర్తు చేస్తున్నారు.



## ఖరీఫ్ పంటల మద్దతు ధరల పెంపు హర్షణీయం

- రైతు సంక్షేమం కోసం భాజపా ప్రభుత్వం కృషి
- భాజపా పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్
- పట్టణ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** ఖరీఫ్ పంటలకు మద్దతు ధరలు పెంచిన సందర్భంగా వేములవాడ పట్టణంలో బీజేపీ పట్టణ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ హాజరై మాట్లాడుతూ ఖరీఫ్ పంటల మద్దతు ధరలను భాజపా కేంద్ర ప్రభుత్వం పెంచడం హర్షణీయమని, రైతు సంక్షేమం కోసం భాజపా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. "జై జవాన్ జై కిసాన్" నినాదాన్ని నిజం చేస్తూ కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఖరీఫ్ పంటల మద్దతు ధరలు పెంపు రైతులకు మేలు చేస్తుందన్నారు. అలాగే దేశ భద్రతా పరంగా 'ఆపరేషన్ సిందూర్' విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన యుద్ధ సామగ్రిని సమకూర్చిన ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. అనంతరం భాజపా పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు మామిండ్ల లక్ష్మిరాజం మాట్లాడుతూ, "రైతుల పక్షపాతిగా మోదీ తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతగా ఈ పాలాభిషేకాన్ని నిర్వహించాం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణస్వామి, అన్నం నరసయ్య, బిల్ల కృష్ణార్జున్, నేరెళ్ల సాయి, బుర్ర మనీష్, కొన్నాల రఘుపతి, తదితర బీజేపీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## మల్లన్న తండాలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ 3వ వార్షికోత్సవ వేడుకలు

ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సేవాలాల్ తండా లోని సేవాలాల్ మహారాజ్ ఆలయం 3వ వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బోగ్ బండార్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏమ్మెల్సి కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్సీ కవితకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు బోనాలతో, సంప్రదాయ నృత్యాలతో డప్పు కళాకారులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత బోనం ఎత్తుకొని ఆలయం వరకు నడుచుకుంటూ వెళ్లారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు సేవలాల్ మహారాజ్ ఆలయంలో నిర్వహించిన హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత లంబాడి మహిళలతో కలిసి నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్వహకులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, భక్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటల మద్దతు ధరలు పెంపు - రైతులకు ఆర్థిక భరోసా

- ప్రధాని మోదీకి రైతాంగం పక్షాన కృతజ్ఞతలు
- భాజపా బోయినిపల్లి మండలాధ్యక్షులు : ఎడపల్లి పర్శరాములు



**బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, మండల భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల అధ్యక్షులు ఎడపల్లి పర్శరాములు ఖరీఫ్ పంటల మద్దతు ధరలను భాజపా కేంద్ర ప్రభుత్వం పెంచిన నేపథ్యంలో రైతాంగంలో ఆనందం వెల్లివిరిసిందని,ఈ సందర్భంగా యావత్ రైతాంగం తరపున భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎడపల్లి పర్శరాములు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే భాజపా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మద్దతు ధరలను పెంచుతూ రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఆయన తెలిపారు. మోదీ నాయకత్వంలో కేంద్రం చేపడుతున్న చర్యలు వ్యవసాయ రంగానికి బలాన్నిస్తాయన్నారు. పంటల సాగులో పెట్టుబడులు పెరుగుతున్న ఈ రోజుల్లో మద్దతు ధరలు పెంపు రైతులకు ఊరట కలిగించిందని, తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నూతన శక్తి చేకూరుతుందని ఎడపల్లి పర్శరాములు పేర్కొన్నారు.

## వేములవాడలో మున్నూరు కాపు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేసింది. సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు కోయినేని బాలయ్య, ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్‌లు నూతన సభ్యులను కండువాలతో ఘనంగా సత్కరించారు.గౌరవ అధ్యక్షులుగా నామాల పోచెట్టి, బింగి శ్రీనివాస్‌లు, ఉపాధ్యక్షులుగా మర్రిపెల్లి మల్లేశం, ఉప్పుల దేవరాజు, వరి లక్ష్మి నారాయణ, నామాల శేఖర్, ఆకుల శ్రీనివాస్, కూరగాయల శంకర్‌లు బాధ్యతలు స్వీకరించారు. కోశాధికారిగా రామతీర్థం వెంకటేష్, సంయుక్త కార్యదర్శిగా జయరపు శ్రీధర్, కార్యదర్శులుగా చిలుక దేవరాజు, ఇప్పపుల వినోద్, బుట్టి రమేష్, రైకనపట అంజయ్యలు నియమితులయ్యారు.జాయింట్ కార్యదర్శిగా బోనాల శివ, మీడియా కన్వీనర్‌గా తౌగరి కరుణాకర్ బాధ్యతలు స్వీకరించగా, ముఖ్య సలహాదారులుగా చిలుక రమేష్, వరాల దేవయ్య, నామాల లక్ష్మిరాజాం, నామాల రాజేశం, రామతీర్థం రాజు, బింగి మహేష్, కోయినేని శ్రీనివాస్, కొల రామ్మూర్తి లు నియమించబడ్డారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు, సభ్యులు కుల అభివృద్ధి లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవ సభను

# విజయవంతం చేద్దాం

- గోడప్రతిని ఆవిష్కరించిన లాయక్ పాషా






**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి ఆధారశిలలుగా నిలిచిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (టీజేఎఫ్) 25వ వార్షికోత్సవం (రజతోత్సవ సభ) ను ఈనెల 31న హైదరాబాద్ జలవిహార్ లో ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో గురువారం వాల్ పోస్టర్ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (హెచ్143)రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాజన్న సిరిసిల్ల జిల్లాధ్యక్షులు లాయక్ పాషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యం వహించింది. ఈ సందర్భంగా టీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ, "2001 మే 31న 'తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు' నినాదంతో ఆవిర్భవించిన ఫోరం, 2014 వరకు జరిగిన రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది," అని గుర్తు చేశారు. అల్లం నారాయణ నేతృత్వంలో తెలంగాణ ఉద్యమ గాధను ప్రపంచానికి తెలిపిన ఘనత టీజేఎఫ్‌దేనని పాషా స్పష్టం చేశారు. "25వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా జరుపుతున్న రజతోత్సవాల సభకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరై జర్నలిస్టుల జాతరను విజయవంతం చేయాలి," అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శి ఆయాచితుల జితేందర్, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, జిల్లా రమేష్, దేవరాజ్, ప్రచార కార్యదర్శి షేక్ రియాజ్, కోడం గంగాధర్, హరీష్, విష్ణు, రాజేందర్, వెంకటేష్, ఇమ్రాన్, ఫహద్ పాషా, సల్మాన్, శ్యామ్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతికత రైతుల పంటలపైనే

# ముంగిట్లో శాస్త్రవేత్తల సందేశం

- మన్వాడలో అన్నదాతలతో ప్రత్యక్ష సన్నిహితంలో శాస్త్రవేత్తలు



**బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని మాన్వాడ గ్రామంలో గురువారం "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు %-% అన్నదాతల అవగాహన కార్యక్రమం" విజయవంతంగా కొనసాగింది.ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించగా, ప్రస్తుతం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో నిర్విరామంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. ఎం. సంపత్ కుమార్, కె. భవ్యశ్రీ, మండల వ్యవసాయ అధికారి కె. ప్రణీత,మండల ఉద్యాన అధికారి లోకేష్, ఆయిల్ పామ్ సాగు ప్రతినిధులు ప్రేమ్ సాయి రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు. రైతులకు అధిక దిగుబడులు సాధించేందుకు అనుసరించాల్సిన ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చారు.

**శాస్త్రవేత్తలు తమ ప్రసంగంలో రైతులు పరిగణనలోకి తీసుకోవలసిన ఆరు ముఖ్యమైన అంశాలను వివరించారు:**

- తక్కువ యూరియా వినియోగం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవాలి.
- రసాయనాల వినియోగం అవసరమైనపుడు మాత్రమే చేయడం ద్వారా నేల ఆరోగ్యం కాపాడాలి.
- రసీదుల భద్రపరిచే అలవాటు వల్ల నష్టపరిహారానికి అర్హత పొందవచ్చు.
- సాగునీటి సంరక్షణ ద్వారా భావితరాలకు నీటి లభ్యత కల్పించాలి.
- పంట మార్పిడి విధానం ద్వారా స్థిర ఆదాయం పొందవచ్చు.
- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా భావించి చెట్లను అధికంగా నాటాలి.

అనే ఆరు సూత్రాలను అన్నదాతలకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వరిలో కొత్త వంగడాలు, కూరగాయల సాగు, పంటలలో చీడపీడల నివారణ చర్యలపై కూడా వివరంగా చర్చ జరిగింది. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి రవళి, విద్యార్థులు ముకేష్, జాస్మిన్ లతో పాటు మాన్వాడ గ్రామానికి చెందిన రైతులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## భట్రాజు లు అన్ని రంగాల్లో

# ముందుండాలి: దైవాజ్ఞ శర్మ

**రాజకీయంగా ఆర్థికంగా యువత బలోపేతం కావాలి: విష్ణువర్ధన్ రాజు**

**వివిధ సేవలందించిన భట్రాజు లకు ఉగాది పురస్కారాలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రవీంద్రభారతి లో తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఆధ్వర్యంలో భట్రాజు కవులకు, గెస్ట్ స్పీకర్ లకు, విశిష్ట సేవలందించిన ప్రముఖులకు ఉగాది పురస్కారాలు తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దైవ దైవాజ్ఞ శర్మ, విష్ణువర్ధన్ రాజు వచ్చేశారు. ఈ సందర్భంగా దైవాజ్ఞ శర్మ మాట్లాడుతూ భట్రాజులు కవి కోవిదులని,సరస్వతీ పుత్రులని, ఎంతోమంది మహానుభావులకు విద్య నేర్పిన గురువులు భట్రాజు లని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో భట్రాజు కులంలో అక్షరాస్యత వందశాతం వుంటుందని గొప్ప కవులు, మేధావులు ఉద్యోగులు ఉన్నతాధికారులు భట్రాజు కులం లో ఉన్నారని వివిధ రంగాల్లో సేవలు ప్రముఖులకు ఉగాది పురస్కారాలను అందించడం ఎంతో సంతోషంగా ఉందని కవులకు రవీంద్రభారతి లో కవి సమ్మేళనం నిర్వహించమని దాదాపు 60 మంది కవులు హాజరయ్యారని, వారందరికి రాళ్లబండి శేషంరాజు పేరు పై పురస్కారాలు అంద చేశామని ,ఈ పురస్కారాలను వారి మనుమలు రాళ్లబండి కృష్ణ మోహన రాజు ఏర్పాటు చేస్తారని తెలిపారు.పూర్వపు కవులు బిరుదురాజు రామరాజు, ఆత్మకూరు అంబటి లక్ష్మీ నరసింహా రాజు, రాళ్లబండి కవితా ప్రసాద్, చక్రాల దుర్గానంద్ లాంటి గొప్ప కవుల పేర్ల పై పురస్కారాలు అంద చేశామని విష్ణువర్ధన్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనం కార్యక్రమంలో ప్రముఖ కవి రాళ్ళబండి గోవర్ధన్ రాజు అధ్యక్షతన సి.వి.జయవీర్ రాజు, ఎన్.రమేశ్వర్ రాజు, విజయరామరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రాజు మాట్లాడుతూ భట్రాజు లు గా జన్మించడం మా పూర్వజన్మ సుకృతమని, ఎంతోమంది రాజకీయ నాయకులు మేధావులు భట్రాజు ల వద్ద విద్య నేర్చుకున్నారని, రాజుల ఆ స్థానంలో కవులుగా ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందామని, భట్రాజు నూట కవిత వినందే రాజులకు ఆరోజు నిద్రపట్టేది కాదని, మనమందరం రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని అన్నారు.ఈ సందర్భంగా ప్రతికంఠం విజయరామ రాజు రచించిన గీతాన్ని విష్ణువర్ధన్ రాజు ఆవిష్కరించారు.విద్యా ఉపాధి కమిటీ చైర్మన్ కేసిపెద్ది నరసింహా రాజు గెస్ట్ స్పీకర్ లకు పురస్కారాల వివరాలు వివరిస్తూ ఈ కులంలో ఉన్నత పదవులు, విజేతలైన వారిచే విద్యార్థులకు, తల్లితండ్రులకు ప్రతివారం గూగుల్ మీట్ ద్వార తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

విశిష్ట సేవలందించిన వారికి ఎనబై అయిదు భట్రాజు కుల బాంధవులకు ఉగాది పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ భట్రాజులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని నేటి యువత రేపటి తరానికి ఆదర్శం కావాలని కష్టపడి మనల్ని చదివించిన తల్లితండ్రులను ఎప్పటికీ మర్చిపోవద్దు, యువత అన్ని రంగాల్లో ముందుండాలని, భట్రాజు సంఘంలో యువకులు వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమం లో అంబటి సురేందర్ రాజు ,ప్రముఖ పత్రికా సంపాదకులు కూరపాటి రంగరాజు, మరియు కరుణాకర్ రాజు, అంబటి బాపిరాజు,హేమలత రాజు, సావిత్రి, గీతా రాణి, రుద్రాణి, బిరుదరాజు సీతారామరాజు, కూరపాటి నరసింహా రాజు, భరద్వాజ రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థుల రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సునీల్ జన్మదిన వేడుకలు




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** విద్యార్థుల రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు యోచ్చు సునీల్ జన్మదిన వేడుకలు అభిమానులు నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ నేటి యువత రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని, రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని డివిజన్లో పోటీ చేసేందుకు యువతకు అవకాశం కల్పిస్తామని, నేటి సమాజంలో రాజకీయ నాయకులు దోచుకొని దాచుకుంటున్నారే తప్ప, ప్రజలకు సేవ చేయటం లేదని, బడుగు బలహీన ముస్లిం మైనార్టీ వర్గాలకు రాజకీయంగా అవకాశాలు ఎక్కడ కనిపిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల రాజకీయ పార్టీ రాష్ట్ర సభ్యులు ఇజ్జగిరి కమలాకర్, జిహెచ్ఎంసి అధ్యక్షులు సాయి మహేష్ భాగవతుల, రాష్ట్ర యువజన అధ్యక్షులు గోకికార్ అనిల్, జిహెచ్ఎంసి కార్యదర్శి నందాల అనిల్ కుమార్, ఎల్బీనగర్ ఇంచార్జ్ కోషిగా అనికేత్, ఎడ్ల నరేష్, సాయి కాంత్, కళ్యాణ్, మాధవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఇంటి దొంగలు

- యాదగిరిగుట్ట గుడి వద్ద పోలీసులును చూసి కారు వదిలేసి పరార్
- చింతపండు దొంగిలించడానికి ప్రయత్నించిన ఔట్సోర్సింగ్ సిబ్బంది
- ఎస్పీఎఫ్ పోలీసులను చూసి పరారుకియత్నం - ఎస్పీఎఫ్ అధికారి చాకచక్యంతో చిక్కిన దొంగలు
- ఎంత కాలంగా ఎంతమంది ఇలా దోపిడీకి తెగబడ్డారో.?
- యాదగిరిగుట్ట ఆలయంలో ఎన్ని రకాల వస్తువులు చోరీకి గురవుతున్నాయి..?
- యాదగిరిగుట్ట నిర్వహణలో దొరికినోడు దొంగ దొరకనోడు దొర అన్నట్లుగా లోలోపల వ్యవహారాలా.?





**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో ఇంటి దొంగలు పడ్డారు. స్వామి వారి సన్నిధిలో పనిచేస్తూనే స్వామి వారికే శఠగోపం పెట్టబోయారు. అయితే ఆ ఇంటి దొంగలు ఏం చేశారు.? ఎలా పట్టుబడ్డారు.? తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. రాష్ట్రంలో తెలంగాణ తిరుపతిగా పేరుందిన యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ప్రజల ఇలవేల్పుగా వెలుగుందుతున్నాడు. కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఇటీవల కాలంలో భక్తుల తాకిడి చాలా ఎక్కువైంది. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని సాధారణ రోజుల్లో 30 వేలకు పైగా.. శని, ఆదివారం, సెలవు దినాల్లో 50 వేల మంది భక్తులు దర్శించుకుంటున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు యాదగిరిగుట్టకు తరలి వస్తున్నారు. లడ్డు, పులిహోర, దద్దోజనం, చెక్కర పొంగళి, బెల్లం పొంగళి, క్షీరాన్నం, కేసరిబాత్, సిరా, కీర్, జిలేబి, లడ్డూ, వడ, కారా బూంది, దోశ, శొండెలు, బజ్జీలు, చక్క శీతలం, వడపప్పు, కట్టె పొంగళి వంటి బోగాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పిస్తారు. యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దర్శించుకున్న భక్తులు లడ్డు, పులిహోరలను మహా ప్రసాదంగా భావిస్తుంటారు. ఈ ప్రసాదాలను ఇంటికి తీసుకువెళ్లి కుటుంబ సభ్యులకు పంపిణీ చేస్తుంటారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఉద్యోగులతోపాటు మరికొందరు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు కూడా పని చేస్తున్నారు. స్వామి వారి సన్నిధిలో పనిచేసే మధు, గణేష్ అనే ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేతివాటం ప్రదర్శించారు. ప్రసాదాలకు వినియోగించే పదార్థాలపై అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మధు గణేష్‌లు కన్నేశారు. స్వామి వారి నైవేద్యం, ప్రసాదాలకు వినియోగించే పదార్థాలను గుట్టుచప్పుడు కాకుండా తరలించే ప్రయత్నం చేశారు. ఇంకేముంది.. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో కారులో కొండపైకి వచ్చి స్వామి వారి పోటు శాలకు పక్కన ఉండే స్టోరేజీ వద్దకు చేరుకున్నారు. కొండపైన ప్రసాద తయారీ కేంద్రం నుండి చింతపండు బస్తాల చోరీకి యత్నించారు. కన్వేయర్ బెల్టు ద్వారా బయటకు తెచ్చి కారులో తరలించేందుకు సిద్ధమయ్యారు. అదే సమయంలో పెట్రోలింగ్‌కు వచ్చిన పోలీసులను చూసి కారు, చింతపండు బస్తాలను వదిలేసి పారిపోయారు. కారులోని 10 చింత పండు బస్తాలను స్వాధీనం చేసుకున్న ఎస్పీఎఫ్ పోలీసులు పారిపోతున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మధు, గణేష్‌లను పట్టుకున్నారు. ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చింతపండు బస్తాలను దొంగిలించే సమయంలో రికార్డు కాకుండా ఉండేందుకు సీసీ కెమెరాల వైర్లను తొలగించారని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశామని, ఈ చేతివాటం వెనుక మిగిలిన ఆలయ ఉద్యోగుల హస్తం ఏమైనా ఉందా అనే కోణంలో శాఖపరమైన విచారణ కూడా నిర్వహిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. గతంలో ఇటువంటి ఘటనలు జరిగాయా, రాత్రిపూట ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కొండపైకి ఎలా వచ్చారు.? ఎస్పీఎఫ్ సిబ్బంది ఎవరైనా సహకరిస్తున్నారా అనే కోణంలో కూడా విచారణ జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.





# అధికారుల అవినీతి ఆక్రమాలు ప్రశ్నించడం నేరమా.?

- సమస్యలపై స్పందించని అధికారులను ప్రశ్నించే హక్కు ప్రజలకు లేదా.?
- అవినీతిని ప్రోత్సహిస్తూ అక్రమాలు చేస్తున్న బేగంపేట సర్కిల్ డిసిపి సుస్మిత పై చర్యలు లేవా.?

సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్) అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టడం అధికారులు ఒక ఆనవాయితీగా చేసుకోవడం జరిగింది. బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ డిసిపి సుస్మిత తనపై చేసిన ఆరోపణలు పూర్తి అవస్థ వాళ్ళని సుదీప్ పటేల్ పేర్కొన్నారు. నేను ఒక సోషల్ వర్కర్నని సమాజంలో ఉన్న సమస్యలు, అవినీతి అక్రమాల పై ఫిర్యాదులు చేయడం వాటిని పరిష్కరించడం చేస్తానని అందులో భాగంగా బేగంపేట సర్కిల్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలపై కూల్చివేయాలని ఆర్డర్లు ఉన్న జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవి కిరణ్ ఆదేశాలను లెక్కచేయకుండా బేగంపేట సర్కిల్ డిసిపి సుస్మిత అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఇదే కాకుండా తన బాధ్యతలను పూర్తిగా విస్మరించి అనేక అవినీతికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. బేగంపేట సర్కిల్ పూర్తిగా కమర్షియల్ ప్రాంతం కావడంతో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారని ఇదే కాకుండా తను నిర్వహించాల్సిన బాధ్యతలను నిర్వహించకుండా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా ఆర్టిఐ చట్టానికి సమాధానాలు ఇవ్వకుండా ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తనకు ప్రజలు తెలపడంతో విషయం డి సి పి సుష్మిత వద్ద చర్చించడం జరిగిందన్నారు. దానితో నన్ను ప్రశ్నిస్తావా నన్ను ఉన్నత అధికారులే ప్రశ్నించారు నేను ఒక డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారిని నీపై కేసు పెడతాను ఏం చేసుకుంటావో చేసుకో అంటూ తనపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ఒక అధికారిగా తనను బెదిరించడం జరిగిందన్నారు. బేగంపేట సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగం నందు అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి సంబంధించిన లీస్ ల్యాండ్ స్థలాలలో అక్రమ నిర్మాణాలకు బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది పూర్తిగా సహకరించి కోట్లల్లో ఉన్న ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పేర్కొన్నారు. వీటిని కట్టడి చేయాలని జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు అనేకసార్లు ఫిర్యాదు చేసిన జోనల్ కమిషనర్ డిసిపి సుస్మిత బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏకమై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారులను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా.? అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడడంతో పాటు ప్రజలకు సేవ చేయకుండా జీతాలు తీసుకుంటూ ఇలా ఎవరు ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టి ఎవరు ప్రశ్నించొద్దు మాతో మాట్లాడొద్దు మేము చేసింది చట్టం అన్నట్లు వ్యవహరించడం డీసీపీ సుష్మత్తుకు తగదన్నారు. ఈమెపై గతంలో కూడా అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని వీటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని అనేక అక్రమాస్తులు కలిగి ఉన్నారని ఇదే కాకుండా తన భర్త ఒక ఆర్కిటెక్చర్ కావడంతో ఆయన సహకారంతో అనేక అక్రమాలకు పాల్పడ్డట్టు జిహెచ్ఎంసి సిబ్బంది తనకు పలుమార్లు తెలపడం జరిగిందన్నారు. ఇలా ఒక ఏసీపీ అక్రమ సంపాదన కోసమే డ్యూటీ చేయడం బాధ కలిగించిందని ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్, ఏసీబీ అధికారులు పూర్తిస్థాయిలో బేగంపేట సర్కిల్ డిసిపి సుస్మితపై పూర్తిస్థాయి విచారణ చేసి వాస్తవాలను ప్రజల వద్ద ఉంచాలన్నారు. నాపై పెట్టిన తప్పుడు కేసుని కొట్టివేయాలని ఆయన కోరారు.



# బోర్డులో అక్రమ నిర్మాణాలను తావు లేదు:సిఈ:ఉమాశంకర్



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నెలకొన్న అక్రమ నిర్మాణాలు గమనించి నోటిసులు జారీ చేస్తూ, సిబ్బందితో నేలమట్టం చేస్తున్న బోర్డు ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారులు. వివరాల్లోకి వెళితే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇవో



మధుకర్ నాయక్ ఆదేశాల మేరకు నిన్న గురువారం కార?న పరిధిలో ఉన్న “టెక్స్ట్ బుక్ కాలనీ”లో బోర్డు ఇచ్చిన అనుమతులకు మించి అక్రమ నిర్మాణం చేపడుతున్నట్లు ఫిర్యాదు రావడంతో సిఇవో మధుకర్ నాయక్ ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కంటోన్మెంట్ చీఫ్ ఇంజనీర్ ఉమాశంకర్ నేతృత్వంలో కంటోన్మెంట్ చీఫ్ ప్లానర్ ఫణి కుమార్ తో పాటు అసిస్టెంట్ ఇంజనీర్లు,సిబ్బంది మూడో అంతస్తులో అక్రమ నిర్మాణాన్ని తొలగించారు.ఉమాశంకర్ మాట్లాడుతూ బోర్డు పరిధిలో ఉన్న ప్రజలు అధికారులు ఇచ్చిన అనుమతులకు మించి నిర్మాణం చేపడుతే తొలగించక తప్పదన్నారు.అనవసరంగా అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో ఆస్తి నష్టంతో పాటు కంటోన్మెంట్ నోటిసులకు జవాబు ఇవ్వక తప్పదు.

# చింతపండు దొంగలను, సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కొండపైన దేవస్థానం ప్రసాద విక్రయశాలలోని గోదాం నుండి పది బస్తాల చింతపండు దొంగతనం చేస్తూ పట్టుబడిన సురక్ష ఉద్యోగులు పైన పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి డిమాండ్ చేశారు. ఈ దొంగతనానికి సహకరించిన ఉద్యోగస్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేని యెడల దేవస్థాన ఈవో ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు యాదగిరి దేవస్థానంలో లేని దొంగతనాలు ఇప్పుడు కొత్తగా జరుగుతున్నాయని, దీనికి సహకరించిన దేవస్థానం ఉద్యోగులను సస్పెండ్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులతో చింతపండుతో పాటు ఇంకా ఇతర అంశాలపై విచారణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవపూజ అశోక్, ఆరె శ్రీధర్, ముక్కెర్ల సతీష్ యాదవ్, కోన్యాల నరసింహారెడ్డి, దండబోయిన వీరేశం, శారాజీ రాజేష్ యాదవ్ పాల్గొనడం జరిగింది.

# కవిత లేఖపై స్పందించిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



హైదరాబద్ ప్రశ్నన్యూస్: తెలంగాణ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తన తండ్రి కేసీఆర్‌కు రాసిన లేఖ చర్చనీయాంశంగా మారింది. ఈరోజు కూడా కవిత సొంత పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత వ్యవహారంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం స్పందించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ, కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదని, కానీ నాయకులు, కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం కచ్చితంగా నేరమని ఆయన అన్నారు. ఈ పనులన్నీ కేసీఆర్ నేర్పించినవి కావా? అని ఈటల ప్రశ్నించారు. “బీజేపీ స్టేట్ ఫైట్ చేస్తుంది తప్ప, స్ట్రీట్ ఫైట్ చేయదు. నీచ రాజకీయాలు మేము చేయబోము” అని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల పాటు కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారని, ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి భంగపడ్డారని విమర్శించారు. నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్ అయితే, దాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతానని, అది తన సంస్కారమని ఈటల పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన కమిషన్ విచారణకు ఒక ఎంపీగా, మాజీ ఆర్థిక మంత్రిగా తాను తప్పకుండా హాజరవుతానని ఆయన స్పష్టం చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588